# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*

******************************************************************************************



******************************************************************************************
రక్తాక్షి ఉగాది ప్రత్యేక సంచిక, శుభాకాంక్షలతో
******************************************************************************************

TFAS
C/O Dr. R.K. JONNADA
77 HILLCREAST DRIVE
MORRISTOWN, N.J. 07960

FIRST CLASS




TO:

*April 1984*

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సారస్వత పత్రిక

సంపుటి: 1 ఏప్రెల్ 1984 సంచిక: 4


పాఠక మిత్రులకు:

సంగీత మూర్తి త్రయ దినోత్సవము మార్చి 17వ తేదీన జనరంజకంగా జరిగినది. ఆరోజున ఎందరో పెద్దలు, పిల్లలు పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేశారు. ముఖ్యంగా నాలుగు సంవత్సరములు కూడా నిండని మాస్టర్ గణేశ్ తన కీర్తనలో ప్రేక్షకులనానంద పరిచాడు. ఈ సంగీత కార్యక్రమములో CARNATIC MUSIC ASSOCIATION వారు ఎంతో ఉత్సాహముగా పాల్గొన్నారు. ఇకముందు ఆ సంస్థలో కలిపి సంగీత కచ్చేరీలను ఏర్పాటు చేయుటానికి ప్రయత్నం చేస్తున్నాము. ఏప్రిల్ 7వ జరుగబోవు రక్తాక్షి ఉగాది ఉత్సవములో పిల్లలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా Rehearsals చేస్తున్నారు. ఆరోజున మీరందరూ వచ్చి కార్యక్రమమును జయప్రదం చేయగలరని ఆశిస్తూ ... రామకృష్ణ జొన్నాద

మామాట:

తెలుగు కళ, సంస్కృతి వ్యాప్తికై స్థాపింపబడిన తెలుగు కళా సమితి, తెలుగు జ్యోతి దిన దినమునకు అభివృద్ధి చెందుతున్నాయి. మీ యొక్క అభిప్రాయములను నిస్సంకోచముగా వెలిబుచ్చండి. మీ భవిష్యత్తుకు, మీ పిల్లల భవిష్యత్తుకోయీ సంస్థ పాటుపడుతున్నది. ముందుముందు మీకు ఉపయోగపడే సమాచారములు అందజేయుటకు సాధ్యమున్నంతవరకు ప్రయత్నిస్తాము. ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందుటకు మీ ప్రోత్సాహము, సహాయ సహకారములు ఎంతో అవసరము. ఈ పత్రిక మీ వద్దకు చేరుటకు ప్రతి యొక్కటికి 80 c. అవుతుంది. మీరు సభ్యత్వము స్వీకరించక పోతే ఈ పత్రికను మీకు అందజేయలేకపోవచ్చు. కాబట్టి 21వ పేజీలోని సభ్యత్వ దరఖాస్తును త్వరలో నింపి పంపండి. మీ సలహాల నందజేయండి. త్వరపడండి. మీ స్నేహితులకు కూడా చెప్పండి.

— తెలుగు కళా సమితి.

---

కృతజ్ఞత: ఈ పత్రిక, ఇన్ని తెలుగు జ్యోతుల వెలుగుకై భారతంలో శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మగారు, ఆంధ్ర జ్యోతి అధికారవర్గము వారు ఎన్నో కథలను, వ్యాసాలను, వ్యంగ్య చిత్రములను, జోకులను పంపించారు. అంతే గాకుండా యీ పత్రిక పెట్టిమీద బొమ్మను, Title ను కూడా రూపొందించి పంపించారు. వారికి యీ తరఫున, తెలుగు కళా సమితి తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నారు. "దీని ఏదైనా మేల్ చేసి జనులకు చూపవోయ్" అన్న వాక్యానికి జీవం పోశారు శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మగారు.

— కే.ర.

*Please Patronize our Advertisers:*


DOCTORS & DENTISTS

NOW YOU CAN OWN A COMPUTER SYSTEM TO MANAGE YOUR PRACTICE

OUR MEDIPAX CAN

* DO PATIENT BILLING & INSURANCE CLAIMS
* DO CROSS-BILLING - INSURANCE TO PATIENT & VICE VERSA
* DO INDIVIDUAL PRODUCER REPORTS IN A GROUP PRACTICE
* DO DAILY, MONTHLY & YEAR-TO-DATE FINANCIAL SUMMARIES
* DO STATISTICAL REPORTS BY PROCEDURES & DIAGNOSTICS
* DO AGING OF PATIENT BALANCES
* DO A LOT LOT LOT MORE

OR CUSTOMIZE MEDIPAX TO SUIT YOUR PRACTICE AND SPECIALITY

FOR
AN OBLIGATION FREE DEMONSTRATION AT YOUR PREMISES
CALL

201-287-3163 201-561-5491 201-787-6318

OR WRITE TO
MICROPAX INC.,
101 RODAK CIRCLE, EDISON, NJ 08817

## ఉగాది పండుగ

– శ్రీ వి. సీతారామయ్య, ప్రెసిడెంట్, న్యూయార్క్

క. తూరుపు కొండను తెలతెల
వారెను రక్తాక్షి నూత్న వర్షోదయ సం
ధ్యారుణిమ మా రమణీయం
బై రంజిలె తూర్పు దిశయు నాకసమందున్.

ఉ. లేపిన నమ్మ, లేచియును లేవక యుందురు బాలబాలికల్
తీపియు కారమున్ పులుపు దింటకు వెఱ్ఱవహింత్రు గాని యా
వేపపువ్వున్ భుజించుటకు వేగిరపాటును జూపరెవ్వరున్
తీపి యదొక్కటే యైన, దివ్యము కాదె? జీవితంబులన్.

సీ. ఉదయ సంధ్యా మహోజ్జ్వల కాంతిలో
భాసిల్లు సూర్యబింబము లోన
నారీమణీ హస్త నీరజముల యందు
పండిన గోరింట పంట లోన
ఊరుగాయల కొరకు నువిదలు దంచిన
మిరపకారము యొక్క మెఱుపులోన
నూతన నామని లక్ష్మి నుదుటి కుంకుమ మనంగ
పూచిన మందార పువ్వులోన

గీ. రమ్య వాసంత వైభవారంభ వేళ
భవ్య శృంగార సౌందర్య భరితమైన
ప్రకృతి సర్వంబు తనకాంతి పరిఢవిల్లె
ననగ రక్తాక్షి కన్నెర్ర యువని వెలసె.

శా. భానుడంబర వీథి గానబడియెన్ ప్రాభాతవేళా విహం
గానేకస్వన సంగతించితి వసంతాహ్వాన గీతుల్ వినం
గానయెన్, రవికాంతి గాంచి యుపవనం బాస్వాంచె పెన్నంగ బా
లా నీకాస్య విలాస మూన నవ వర్షాద్యుత్సవోత్సాహమే.

సీ. నూత్న జామాత్ర సంతోష సార్థంబు మా
మలు కొన్న పలు బహుమతుల తీరు
అభ్యంగన స్నాన మాచరించిన చిన్ని
బాలుర నూత్న వస్త్రాల తీరు
తనదు కృషి ఫలంబు గనుచు గర్వము చెందు
హాలికుని మీసాల నందగింపు
మల్లికా వర సుమ వల్లరీ భర వేణు
లలితల మెసలంకృతుల తీరు

తే.గీ. కనుటకుత్సుకతను జూపు జనుల కొరకు
మహిత మనోజ్ఞ సౌందర్య సహిత యగుచు
శ్రేయ సౌభాగ్య సంతోష దాయి యగుచు
వచ్చియున్నది నూతన వర్ష లక్ష్మి.

---

అట్టమీది బొమ్మ:
"సోగకన్నుల చాన, బుగ్ చుక్క సెరజాణ
తెలుగు జ్యోతులలో మా ఇల్లు వెలగాల అంటూ
రారమ్మని, పేర్చి చూడ రమ్మంది." కె.ర.


EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY

EVERY DAY IS A SALE DAY

**BEST BUY IN TOWN**

**J.P. GENERAL GROCERS**

86-15 ROOSEVELT AVE.
JACKSON HEIGHTS, N.Y. 11372
**(212) 639-6300**

*We carry a full range of Indian/Pakistani Groceries and spices. Patak's Pickles. Long Grain Rice. Toordal and many more items.*
*Mail Order accepted.*
*Rent Video Cassettes Dollar a day.*
*Fresh vegetables, records and audio cassettes are available.*

Ample Parking Available.
**Open 7 Days 10.00 a.m. to 7.30 p.m.**

01845 1284

0184S 1284

EVERY DAY IS A SALE DAY

# ఆ ఉగాది మళ్ళీ వస్తుందా!

# పురాణం సీత

## ఇల్లాలి ముచ్చట్లు

ఈ ఉగాదికి మన పెళ్ళయి ఎన్నేళ్ళయినట్లూ ?— ఈ వెళ్ళిపోయిన సంవత్సరాలన్నీ అలానవ్వుతూ పలకరించి ఎక్కడకు వెళ్ళినట్టూ? కలకాలం నిలిచిపోయేవి కొన్నికొన్ని భ్రమలూ జ్ఞాపకాలే గదటండీ ? ఎందుకలా నవ్వుతూ చూస్తారు ? మనకు పెళ్ళయి-ఉండదండి! మనకు పెళ్ళయిన ఆరేడు నెలలకేగా శ్రావణ మాసంలో స్వరాజ్యం వచ్చిందీ. అప్పుడు నాకు పన్నెండోయేడు- పన్నెండోయేట పెళ్ళయితే పదహారేళ్ళకేగా, నానిగాడు పుట్టిందీ ? ఇప్పుడు యీ ప్లవంగ ఉగాదికి చంటివానికి ఎనిమిది నెలలూ వెడతాయి. అబ్బో ఇరవై సంవత్సరాలే .... మీరు నేనూగా ఉన్న మనల్ని మనంగా మార్చేసిన ఇరవై ఉగాదులూ ఎక్కడకు వెళ్ళినట్టు చెప్మా ! నిన్నగాక మొన్న పల్లకీలో తలవొంచుకు కూర్చునట్టూ గడప దగ్గర పేర్లు చెప్పినట్టూ, పేరంటాళ్ళు మనకేసి చూసినట్టూ మీరు నాకేసి చూచి నవ్వి నా చిటికెన వ్రేలు నొక్కినట్టూ.... ఇలా ఎన్నో జ్ఞాపకాలు .... ఈ జ్ఞాపకాల మధ్యన మీ నవ్వు మొహం గుర్తుకొస్తే కొత్త పెళ్ళి కూతురిలా సిగ్గుపడకపోయినా మనసేవిటో ఊరికే - పరవశించిపోతుంది.

నా మొహం-నేనేవి చదువుకున్నాననీ? వస్తుపాఠం పేపయాననీ నన్ను వెక్కిరిస్తూంటారుగా ! మీరు చదువుకుని వచ్చి నన్ను పుస్తకాలు చదవమనీ, పాటలూ అవి పాడమనీ చంపుకుతినేవారు గుర్తుందా ! అప్పుడు నాకు చదువుమీదకు మనసెలా వెడుతుంది? మీ మొహంకేసి చూస్తూ మురిసిపోతూండేదాన్ని.

అప్పుడు ఉగాదికి మొదటిసారి మీ రొచ్చారు గుర్తుందా ? తలుపు తీసింది నేనే-ఎవరో అనుకుని మొహంమీదకు తార్చివేశాను. అప్పుడు మీరని తెలియగానే గుండె ఝల్లుమంది. ఎవరే ఎవరే అంటే నా నోటిలోంచి మాట వస్తేనా ?

ఆవాళ తలంటిపోసుకుందుకు రమ్మని నేనే పిలిచాను. అమ్మ నన్ను పులుసు పొయ్యమని చెప్పింది. నాకు సిగ్గేసింది. మీరు కళ్ళు మూసుకున్నప్పుడు పనిపిల్ల చేతిలో పులుసు గిన్నె పెట్టేసి పారిపోయాను. మీరు పనిపిల్ల కాలు నొక్కకటంగా - అది గిన్నె పారేసి పారిపోయింది. మీకు కోపంవచ్చి నాతో మాట్లాడటం మానేశారు. ఫలహారం చేయనని, బట్టలు కట్టుకోనని అలిగారు, అమ్మ నా మీద కోప్పడింది. నేను ఏడుస్తూ పడుకున్నాను.

అప్పుడు నాన్న దాలయ్య బండీ కట్టించి ఎద్దులబండి మీద పెనుగొండ మిస్సమ్మని సినిమాకు పంపించారు. అప్పుడుమనంచూసిన బాలరాజు సినిమాలో బాలరాజులానే మీరు నాకనిపించేవారు

నేను పూలు కోసుకోవాలని పెళ్ళి గుళ్ళో తోటలో చెరువు మెట్ల మీద మా స్నేహితురాలితో కబుర్లు చెబుతూ కూర్చున్నానని నా చెవి మెలి పెట్టారు. గుర్తుందా ?

మీరు దొంగతనంగా సిగరెట్ల కోసం కాలవ గట్టంట పై ఊరికి షికారుగా వెళ్ళి ఎంత చీకటి పడ్డా రాకపోయే సరికి నా గుండె గబగబ ఎలా కొట్టుకుందనీ ? ఆ కాలవ గట్టంట నా మనసు మీవెనకాలే ఎలా పరిగెట్టిందో నేనిప్పుడు చెప్పలేను.



కొత్త బట్టలు కట్టుకొని నన్ను రాసుకుంటూ మీరు వెళ్ళినప్పుడు, నా తలలోని మల్లెచెండును మీరు కొంటెగా లాగి నా జడను పట్టుకు గుంజినపుడూ, నా నెత్తిమీద పన్నీరు జల్లి, నా మెడకు మంచి గంధం పూసి, నా బుగ్గను చిటికేసి, వెళ్ళి వస్తానని మీరన్నప్పుడూ నిజంగా పండగ ఇంత తొందరగా అయిందేమా అనిపించి మీరు వెళ్ళిపోతున్నందుకు నా కళ్ళలో నీళ్ళు చిమ్మి నాకు చెప్పరాని ఉడుకుమోతుతనం వచ్చేసింది.

ఏమండీ మళ్ళీ అలాటి ఉగాది మనకు వస్తుందంటారా ?

పోన్లెండి మన అమ్మాయికి పెళ్ళవుతుంది. మనింటికి అల్లుడొస్తాడు. చిన చిన్న పేచీలు, కొసరి కొసరి అలంకాలూ అవన్నీ చూస్తూ జ్ఞాపకాల్ని నెమరువేసుకుంటూ కలగానైనా బ్రతకవచ్చు !

ఉమ, భారతి, సీత, సుబ్బు, సీను, రాము యింతమంది పుట్టుకొస్తారని కలగన్నామా ? ఈ మొహాలన్నీ నవ్వుతూ కలకలా తిరుగుతూంటే జీవితం చేదుచేదుగా ఉప్పొప్పగా పుల్లగా తీయగా ఎన్నో ఎన్నెన్నో మధుర స్మృతుల్ని రేపుతుంది.

ఏవండీ ఆ యిరవై ఏళ్ళక్రితం వచ్చిన ఉగాది మళ్ళీ ఎలా వస్తుంది ?

("ఇల్లాలి ముచ్చట్లు" నుండి నమస్కారములతో)

---

క. సిరి తావచ్చిన వచ్చును
సరళంబుగ నారికేళ సలిలము భంగిన్
సిరి తాపోయిన పోవును
కరి మింగిన వెలగపండు కరణిని సుమతీ.

– సుమతీ శతకం


# TAJ MAHAL

**BOUTIQUE & SUPERMARKET**

4811 Stelton Road
South Plainfield, New Jersey 07080
**201-753-0620**

Opposite Japan Saree Palace, Piscataway, New Jersey

ONE STOP SHOPPING CENTER

Quality Groceries, Telugu Audio Cassettes, More than 90 Telugu Video Movies, Largest Selection of quality sarees at very Competitive Prices.

**HOURS: Tuesday to Saturday 12:00 to 8:30 P.M.**
**Sunday 12:00 to 7:00 P.M.**
**CLOSED MONDAYS**

0384S 0884

# తెలుగుదేశ ప్రాచీనత - ఆచార్య శ్రీపతినాయుడు - మదనపల్లె - ఆం.ప్ర

ప్రస్తుతము ఆంధ్రులు లేదా తెలుగువారు నివసిస్తున్న ప్రదేశాన్ని ఆంధ్రప్రదేశ్ అని వ్యవహరిస్తున్నారు. ఇది ఒకప్పుడు ఆంధ్రరాష్ట్రం లేదా విశాలాంధ్ర. దీనికి మరొక రూపాంతరం తెలుగునాడు. ప్రకృతి సహజంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రధానవిభాగములున్నాయి. సముద్రతీరపు జిల్లాలను కోస్తా ఆంధ్ర అని, దత్తమండలములను రాయలసీమ అని, నైజాం ప్రాంతాన్ని తెలంగాణా అని పేర్కొన్నారు. చారిత్రకంగా యీ విభాగాలకు పేర్లు ఎలా వచ్చాయో, ఎలా విడిపోయాయో ఆధారాలు లేవు. ఆంధ్రుల తొలి ప్రస్తావన ఐతరేయ బ్రాహ్మణంలో ఉంది. కాని ఆంధ్రులు నివసించిన భూమి ప్రసక్తి మాత్రం లేదు. రామాయణంలో సుగ్రీవుడు, సీతాన్వేషణకు బయలుదేరుతున్న వానరులను గోదావరి ప్రాంతంలోని ఆంధ్రదేశములో కూడా వెతకమన్నాడట. ఈ యితిహాసంలో దండకారణ్య ప్రసక్తి కూడా వుంది. మహాభారతంలో ధర్మరాజు రాజసూయయాగం చేసేటప్పుడు, అందరి రాజులతో పాటు ఆంధ్రులను కూడా ఆహ్వానించినట్లు వుంది. అశోక మౌర్యుని పదమూడవ శిలాశాసనంలో కళింగ, పుళింద, శబరులతో పాటు ఆంధ్రులు కూడా పేర్కొనబడినారు. గ్రీకు రాయబారి మెగస్తనీసు రచనలో వీరి ప్రసక్తి ఉంది. మౌర్యవంశ పతనానంతరం ఆంధ్రులు స్వతంత్రులైనారు. తొలి ఆంధ్ర సామ్రాజ్య నిర్మాతలు శాతవాహన రాజులు.

అశోకుని ఆధ్వర్యంలో బౌద్ధమతం ఆంధ్రదేశంలో కూడా వ్యాపించింది. మహాదేవుడనే బౌద్ధభిక్షుడు ధాన్యకటకం (అమరావతి) అనే ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని, బౌద్ధమత ప్రచారం చేసినాడు. బౌద్ధయుగంలో ఆంధ్రదేశం మంజీరదేశమని, వజ్రభూమియని, నాగభూమియని పిలువబడింది. మంజీరానది తెలంగాణాములో ప్రవహిస్తున్నది. అందువల్ల ఆ దేశమునకు మంజీరదేశమని పేరు ఏర్పడి యుండవచ్చు. మంజీర గోదావరికి ఉపనది. దీనినే వంజీర అని కూడా పిలుస్తారు. బౌద్ధజాతక కథలలో ఆంధ్ర దేశాన్ని వజ్రదేశం అని పిలిచినారు. ధాన్యకటకం లేదా ధరణికోట కు దగ్గరలో 'పరిటాల' అనే ప్రాంతం వజ్రాలకు ప్రసిద్ధి. ఆ ప్రాంతాన్ని వజ్రాలదిన్నె అన్నారు. అమరావతికి దీపాలదిన్నె అనే పేరు కూడావుంది. గోల్కొండలో కూడా వజ్రాలు లభ్యం కావడంతో దీన్ని వజ్రదేశం అని పిలవడంలో అతిశయోక్తి లేదు. ధాన్యకటకం సమీపంలో నాగవంశానికి చెందిన రాజు ఒక బౌద్ధస్తూపాన్ని ప్రతిష్ఠించాడని, సింహళదేశమునకు చెందిన జాతక కథల్లో ఉంది. నాగరాజు తథాగతుని అస్థికలను సంపాదించి, వాటిపై శారీరక స్తూపాన్ని నిర్మించినాడు. అందువల్ల ఆంధ్రదేశానికి నాగభూమి అనే పేరు వచ్చి యుండవచ్చు.

ప్రాచీనకాలం నుండి ఆంధ్రదేశానికి మరోపేరు తెలుగుదేశం. తెలుగు, తెనుగు అనే పదాలు త్రిలింగ లేదా త్రికళింగ నుండి పుట్టినవే. ఆంధ్రదేశమున మూడు ప్రసిద్ధి చెందిన శైవ కొండలున్నాయి. మూడు లింగాలతో చుట్టబడిన దేశం కాబట్టి త్రిలింగదేశం అన్నారు. త్రిలింగ శబ్దమునకు వికృతరూపం తెలుగు అని వైయాకరణుల అభిప్రాయము. టాలమి అనే గ్రీకు రచయిత తన గ్రంథంలో యీ ప్రాంతాన్ని 'ట్రిలింగాన్' అని పిలిచాడు. ట్రిలింగాన్ నుండి తెలంగాణా పదం పుట్టియుండవచ్చునని భావన. గుణగ విజయాదిత్యుని సాతలూరు శాసనంలో త్రికళింగ అనే పదం వాడబడింది. ఉచ్చారణ దోషం వల్ల ఈ పదం త్రిలింగగా మారిందని ప్రతీతి.

తూర్పు కనుమలనుండి సముద్రం వరకు కృష్ణా గోదావరుల మధ్యప్రాంతానికి వేంగి అని పేరు. దీనినే దక్షరాష్ట్రం అని కూడా పిల్చినారు. ఈ ప్రాంతం సాలంకాయనులనుండి చాళుక్యుల వరకూ తెలుగుదేశమునకు రాజధానిగా వుండేది. సముద్రగుప్తుని అలహాబాదు శాసనంలో వేంగిదేశ ప్రస్తావన ఉంది. ఏపేరుతో పిల్చినా బాపురెడ్డిగారన్నట్లు

— 'తెలుగుదేశం ఒక్కటే' —

తెలుగువారు ఒక్కటే —

"ఆంధ్రజ్యోతి సౌజన్యంతో" —


**For Your Legal Needs in the Tri-State Area**

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Laws, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY.

**(914) 634-3696 — (914) 634-4004 (evenings)**

01843128

# కొలాప్స్ — గంగుల నరసింహారెడ్డి

**“ఏమండీ ఇది చూశారా” అంటూ ఆనాటి దినపత్రికను అందించింది సుశీల అప్పుడే నిద్రలేచిన భర్తకు.**

**“ఏంటో విశేషం” అంటూ అందుకున్నాడు సూర్యారావు.**

**మొదటి పేజీలోనే పావుభాగం ఆక్రమించుకున్న ప్రకటనపై అతని చూపు పడింది.**

“మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు మా విద్యా సంస్థ పూల బాట ఏర్పరుస్తుంది” అనే వాక్యంతో మొదలయిందా ప్రకటన. దానికింద అట్టహాసంగా ఉన్న ఓ బిల్డింగ్ ఫోటో కూడా ఉంది. పచ్చని చెట్ల ప్రాంగణంలో, ప్రశాంత వాతావరణంలో, అధునాతన బోధనా పరికరాలతో నెలకొల్పబడిన తమ కాన్వెంటు స్కూలు కిండర్‌గార్టెన్‌తో ప్రారంభమవుతుందని. అడ్మిషన్లు ‘ఫుల్ స్వింగ్’ లో ఉన్నాయనీ, తమ పిల్లల అభివృద్ధిని కాంక్షించే తల్లిదండ్రులు వెంటనే ప్రిన్సిపాల్‌ను సంప్రదించవలెనని ఆ ప్రకటన సారాంశం.

అన్ని కాన్వెంటు స్కూళ్ళకు ఉన్నట్లు గానే దీని పేరులో కూడా “సువాసన” ఉంది. అయినా తమ పిల్లల అభివృద్ధిని కాంక్షించని తల్లిదండ్రు లెవరుంటారని? తనలోనే చిన్నగా నవ్వుకుంటూ, “ఇటువంటి స్కూళ్ళల్లో సీట్లు దొరకడం చాలా కష్టం సుశీలా” అన్నాడు నిరాసక్తిగా.

“ఇంటి దగ్గర కూర్చొని ఇలా నిరాశగా మాట్లాడితే ఏం లాభముందీ. ఓ సారలా వెళ్ళి కనుక్కోండి మన బాబు అదృష్టం ఎలా వుందో!”

“సరేలే నీ తృప్తి కోసమయినా వెళ్ళొస్తాను” అన్నాడు లేచి బాత్‌రూం వైపు నడుస్తూ.

ఆఫీసుకు బయల్దేరేముందు కూడా సుశీల మరోసారి జ్ఞాపకం చేసింది భర్తకు- ఆ కాన్వెంటు స్కూలుకు వెళ్ళిరమ్మని.

ఆ మధ్యాహ్నం లంచ్ టైమ్‌లో సైకిలుపై స్కూలు అడ్రసు పట్టుకొని వెళ్ళాడు సూర్యారావు! ఆవరణ అంతా చాలా సందడిగా ఉంది. అయితే పేపర్లో ప్రకటించినట్లుగా పచ్చనిచెట్ల చల్లని నీడలు కానీ, ప్రశాంత వాతావరణం కానీ కనిపించలేదు. అధునాతన బోధనా పరికరాల మాట దేవుడెరుగు కానీ స్కూలు భవనం ఏదో నవాబుల కాలం నాటిదయినా పైకి మాత్రం ఎంతో డాంబికంగా ఉంది.

అప్లికేషన్ ఫారాలు అమ్మే కౌంటర్ దగ్గర జనం పెద్ద లైనులో ఉన్నారు. చాలామంది తనలాంటి వారే! క్లార్కు సూర్యారావులే!!

తనూ వెళ్ళి లైనులో నిలబడ్డాడు. ఒక్కో అడ్మిషన్ ఫారం ధర పది రూపాయలనేసరికి గుండె గుభేలుమంది. ఓసారి జేబు తడుము కున్నాడు. షర్టుజేబులోని నోట్లూ, ప్యాంట్ జేబులోని చిల్లర మొత్తం కలిపి పది రూపాయలపైనే ఉన్నాయి. పరవాలేదు!

స్కూల్లో కేవలం వంద సీట్లకే అడ్మిషన్లున్నాయనీ, ఇప్పటికే అప్లికేషను ఫారాలు దాదాపు వెయ్యి అమ్మకమైపోయాయనీ లైనులోని జనం మాటల సందర్భంలో తెలుస్తున్నప్పుడు ఎందుకు అనవసరంగా విలువైన పది రూపాయల్ని వృధా చేయడం అనీ వెళ్ళిపోదామనుకొని, భార్య జ్ఞాపకం వచ్చి, ఊహల్లో చిన్నారి బాబు కాస్తా సూటు బూటులో ఆఫీసరుగా దర్శనమిచ్చేసరికి ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.

నిజానికి అక్కడున్న వారందరి కళ్ళలోనూ తమ పిల్లల గురించిన సుందర స్వప్నాలే వున్నాయి.

అప్లికేషన్ ఫారం కొనుక్కొని ఓమారు చదివేసరికి కళ్ళు తిరిగినంత పనయింది సూర్యారావుకు. తన కొడుకు కిండర్ గార్టెన్‌కు అయ్యే ఖర్చు తను డిగ్రీ చదివినప్పుడు కూడా కాలేదనిపిస్తుంది.

నెలకు ఫీజు యాభై రూపాయలు! అడ్మిషను ఫీజు రెండువందల రూపాయలు!!

నాల్గు జతల టెరికాటన్ దుస్తులుండాలట. రెండు జతల బూట్లు. అంతే కాకుండా శనివారంనాడు ప్రత్యేకంగా తెల్లదుస్తులు, జత తెల్ల కాన్వాసు బూట్లు!

ఇంకో విషయం అతన్ని మరింత కలవరపరిచింది— తల్లిదండ్రులు తప్పనిసరిగా ఇంగ్లీషు మాట్లాడగలిగే సామర్థ్యం గలవారై ఉండాలట! అంతే కాకుండా తమ ఇంటిలో టెలిఫోన్ సౌకర్యం తప్పక ఉండాలట. టెలిఫోన్ ఎందుకంటే పిల్లల్ని మధ్యాహ్నం పూట తల్లితో ఇంగ్లీషులోనే మాట్లాడించి ఇంగ్లీషు భాషా ప్రవీణుల్ని చేస్తారట!!

ఈ అట్టహాసమూ, ఆర్భాటమూ చూసేసరికి అకస్మాత్తుగా ఆ స్కూలుపై అంతులేని నమ్మకం ఏర్పడిపోయింది సూర్యారావుకి. ఇందులో తన కొడుకు చదివితే నిజంగానే ఎంతో గొప్పవాడవుతాడన్న విశ్వాసం కలిగింది.

అదీగాక, సూర్యారావుకు చిన్నప్పటి నుంచైనా, ఇప్పుడైనా ఇంగ్లీషులో మాట్లాడేవారిని అబ్బురంగా చూసే అలవాటుంది. కారణం అతడు తన చదువునంతా తెలుగు మీడియంలోనే వెలగబెట్టడం. ఇప్పటికీ అతను ఇంగ్లీషులో తప్పుల్లేకుండా రాయగలడేమో కానీ పెదవి విప్పి కనీసం ఒక్క ఇంగ్లీషు ముక్కయినా మాట్లాడలేడు. అందువల్ల, అతను ఆఫీసరు ముందూ, ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడే సహోద్యోగుల ముందు ఎంతో కాంప్లెక్సుతో తనను తనే కించపరచుకుంటాడు. ఒక్కోసారి చీదరించుకుంటాడు.

అందుకే మొదటగా కొడుకు పుట్టినప్పుడే అనుకున్నాడు—కనీసం వాడయినా ఇంగ్లీషులో మాట్లాడుతుంటే విని మురిసిపోవాలని.

కాని ఈ స్కూల్లో అడ్మిషన్ దొరికే ఆశ ఏ కోశానా కనిపించడం లేదు. ఏ అర్హతా లేదు తనకు అడ్మిషన్ ఇవ్వమని అడగడానికి.

నీరసంగా, సాలోచనగా బయటకు నడుస్తున్నప్పుడు తన ప్రక్కనే వస్తున్నవారు మాట్లాడుకుంటున్న మాటలు అతనిలో అడుగంటిపోయిన ఆశను చిగురింపజేశాయి.

“ఈ రూల్సు అన్నీ కాగితాలపైనే గురూ! పెద్దలకింపైన రికమెండేషన్, కనులకింపైన డొనేషనుంటే చాలు-చాలా ఈజీగా సీటు దొరికిపోతుంది.”

అప్పుడు జ్ఞాపకం వచ్చాడు రాజారాం సూర్యారావుకు. రాజారాం ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటులో గుమాస్తాయే అయినా కీలకమైన సీటులో ఉన్నవాడు!

రాజారాం జ్ఞాపకం వచ్చాక తన కొడుక్కు సీటు లభించినట్లేనన్న ఆనందం కలిగింది సూర్యారావుకు. ఆ ఆనందంలో వెనుదిరిగి స్కూలు వంక సంతృప్తిగా చూశాడు. కాని ఆ వెంటనే ‘అటువంటి పాతకాలపు బిల్డింగుల్లో స్కూళ్లు పెట్టడానికి ఎందుకు అనుమతిస్తారో?’ అనుకుంటూ బయటకు నడిచాడు. అతని అనుమానానికి రాజారాం దగ్గర జవాబు లభించింది సూర్యారావుకు.

* * *

**సగం రోజుకు సి.ఎల్. పెట్టేసి రాజారాం దగ్గరకు బయల్దేరాడు. కాఫీ, సీట్లో రాజారాం లేడు.**

ఓ గంట నిరీక్షణ తరువాత నింపాదిగా వస్తూ కనిపించాడు. అతన్ని ఎవ్వరూ గుమాస్తా ఉద్యోగం చేస్తున్నాడనీ, తొమ్మిది వందల జీతం మాత్రం వస్తుందనీ అనుకోరు. ఆకారంలోనూ, ప్రవర్తనలోనూ గెజిటెడ్ ఆఫీసరు దర్జా కనిపిస్తుంది.

“ఏంటి గురూగారూ ఇలా వచ్చారు?” అంటూ సాదరంగా పరామర్శించాడు. ప్యూనును పిలిచి రెండు కాఫీలు పట్టమ్మని పురమాయించాడు.

విషయం చెప్పాడు సూర్యారావు.

“అరే ఈ విషయం ఒక నెల ముందుగా చెప్పి ఉంటే మీ పని చాలా ఈజీగా జరిగిపోయేది. దాని పర్మిషన్ ఫైల్ నా చేతుల ద్వారానే వెళ్ళిపోయింది. అయినా ఇప్పటికైనా మన మాట కాదనడనుకుంటా ఆ ప్రిన్సిపాల్. కాఫీ త్రాగిన తర్వాత ఫోన్ చేద్దామండీ!”

సీటు దొరికినట్లుగానే సంబరపడిపోయాడతను. మాటల్లో తన అనుమానం వెలిబుచ్చాడు.

“మీకో విషయం చెప్పేదా గురూగారూ. మీరన్నట్లుగానే ఓ స్కూలుకు పర్మిషన్ ఇవ్వాలంటే మా దగ్గిర కొండవీటి చాంతాడంతటి రూల్సు లిస్టుంది. కాని ఆ నియమాల్ని తూ.చ. తప్పకుండా పాటిస్తే ఇప్పుడున్న స్కూళ్ళల్లో తొంభై శాతం మూతపడాల్సిందే. ఒకవేళ మేం పర్మిషన్ ఇవ్వలేదనుకోండి. వాళ్ళు డైరెక్టుగా ఎడ్యుకేషన్ మినిస్టర్ దగ్గరున్నుండే ఒత్తిడి తీసుకురాగలరు. అందుకే మేం చూసీ చూడనట్లుగానే పర్మిషన్లిచ్చేస్తుంటాం.”

కాఫీ వచ్చింది. త్రాగుతూ “మేం మామూలుగా ఎవ్వరికీ చెప్పని వ్యాపార రహస్యమొకటి చెబుతా వినండి. ఆ ప్రిన్సిపాల్ తన ఆ కాన్వెంటు స్కూల్ పర్మిషన్ కోసం మాకు సమర్పించుకున్న నైవేద్యం ఎంతో ఊహించగలరా....” అంటూ ఆ ‘ఎంతో’ను చెప్పాడు.

వింటున్న సూర్యారావుకు గొంతులోని కాఫీ భగ్గున మండింది.

“అంత మొత్తమా?” కాపేపటికి తేరుకొని ఆశ్చర్యంగా అడిగాడు.

“అతనికొచ్చే ఆదాయంతో పోల్చి చూస్తే అది తక్కువే లెండి. అయినా ఆ మొత్తాన్ని అన్ని వాటాలుగా విభజించి పంచుకుంటే ఎంతొస్తుంది లెండి” అంటూ పెదాలు చప్పరించేశాడు “ఈ రోజుల్లో ఇటువంటి కాన్వెంటు స్కూళ్ళు పెట్టడమంత మంచి బిజినెస్ మరొకటి లేదంటే నమ్మండి....”

మన విద్యా వ్యవస్థనంతా “బిజినెస్” అనే ఓ చిన్న మాటలో తేల్చిపారేశాడు రాజారాం.

“కూర్చోండి. బయటికెళ్ళడ మెందుకు. మా ఆఫీసరు రూం నుంచే ఫోన్ చేస్తాను” అని లేచివెళ్ళి అయిదు నిమిషాల్లో తిరిగి వచ్చాడు.

అతనివంక ఆత్రంగా చూశాడు సూర్యారావు.

“మీ అబ్బాయి అదృష్టవంతుడే లెండి. ఎంతో గట్టిగా అడిగినమీదట ఎలాగైతేనేం ఒప్పుకున్నాడు. కానీ....”

“ఇంకేంటి....” ఆరాటంగా అడిగాడు.

“డొనేషన్ విషయంలో మాత్రం చాలా పట్టుదలగా ఉన్నాడు. టెలిఫోన్ సౌకర్యం లాంటివేవీ మీ ఇంట్లో లేనందువల్ల మొదట అడ్మిషన్ ఇవ్వడానికే వీల్లేదన్నాడు. మీరు నాకు బాగా కావల్సినవారనీ, అడ్మిషన్ ఇవ్వక తప్పదనేసరికి ఒప్పుకున్నాడు.”

“డొనేషన్ ఎంతేంటి?”

“అయిదు వందలేనట.” చాలా సులభంగా అన్నాడు రాజారాం.

గుండెల్లో అయిదు వందల టన్నుల బరువున్న రాయి పడ్డంత భావన!

“అంటే ఫీజులవీ కలుపుకునా....?” ఎలాగో గొంతు పెగల్చుకొని అడిగాడు.

“ఛ ఛ ఫీజులు ఫీజులే. డొనేషను డొనేషనే! రేపుదయం డబ్బు తీసుకొని వెళ్ళి ప్రిన్సిపాల్‌కు నా పేరు చెప్పండి. రేపు పుదయం నేను మరోసారి ఫోన్ చేస్తానులెండి.”

రాజారాంకు కృతజ్ఞతలు చెప్పి, సీటు లభించిందన్న ఆనందం మాట అటుంచి, అదో రకమైన నిర్లిప్త భావనతో బయటకు నడిచాడు సూర్యారావు.

* * *

అడ్మిషన్ ఫీజు, డొనేషన్, బట్టల ఖరీదు, బూట్ల ఖరీదు అంతా కలిపి వెయ్యి రూపాయల దాకా ఖర్చవుతుందని లెక్కేసి చెప్పేసరికి “హమ్మో” అంటూ గుండెపై చేయి వేసుకుంది సుశీల. ఎంత అన్యాయం! అయిదేళ్ళయినా నిండని పిల్లాడి చదువు ఖర్చు మొదట్లే వెయ్యి రూపాయలా?”

“ప్చ్, ఇంకేదయినా మన తాహతుకు తగ్గ స్కూల్లో చేర్పిద్దాంలే, ఏం చేద్దాం.”

“అయ్యో, అలా అంటారేం, మన బాబు అదృష్టం కొద్దీ అంత మంచి స్కూల్లో సీటొస్తుంటే ఇంకేదో చెత్త స్కూల్లో చేర్పిస్తానంటారేం!?” కోపం, ఆశ్చర్యం మిళితమైన స్వరంతో అడిగింది.

“నీకేమన్నా పిచ్చా! వెయ్యి రూపాయలంటే మాటలా? ఈ పరిస్థితుల్లో అంత డబ్బు ఎక్కడ్నుంచి తేను. అయినా నెల నెలా యాభై రూపాయల ఫీజు గురించి కూడా ఆలోచించాలిగా.”

“ఆ యాభై రూపాయల గురించి నాకొదిలేయండి. సినిమాలు చూడటం లాంటివి, ఇంకేమైనా అనవసరపు ఖర్చులు తగ్గించుకుందాం. మనబాబు భవిష్యత్తు కోసం ఏం చేయడానికైనా సరే” దృఢచిత్తంగా అందామె.

“నాకూ లేదా మనవాడు బాగా చదువుకోవాలని. కాని ఇప్పటికిప్పుడు వెయ్యి రూపాయలు ఎక్కడ్నుంచి తేగలం” నిరాశగా అన్నాడతను.

---

“ఆంధ్రజ్యోతి” నిర్వహించిన **1983** ఉగాది కథానికల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ!

—— ఆంధ్రజ్యోతి వారపత్రిక సౌజన్యంతో ——

ఓ నిమిషంపాటు ఇద్దరిమధ్యా మౌనం!

"ఓ పని చేయండి. పసుపుతాడు వేసుకోవడానికి నేనేం సిగ్గుపడను కానీ ఈ పుస్తెలతాడు పెట్టి వెయ్యి రూపాయలు తీసుకురండి. నెలనెలా ఎలాగో కష్టపడి మెల్లిగా తీర్చి విడిపించుకుందాం" అంటున్న భార్య వంక కొత్తగా చూశాడు సూర్యారావు.

నిజమే! సుశీల ఆ క్షణాన తనకు తెలియకుండానే తను మారిపోయింది. కన్నపిల్లల కోసం సర్వస్వాన్ని త్యాగం చేయడానికైనా వెనుదీయని తరతరాల మాతృమూర్తి ఆమె ఇప్పుడు!! ఆమె కళ్ళనిండా తన బాబు బంగారు భవిష్యత్తు గురించిన సుందర స్వప్నాలున్నాయి. ఇప్పుడు తనేం చెప్పినా వినే స్థితిలో లేదనుకున్నాడు సూర్యారావు.

* * *

**స్కూలు ప్రారంభోత్సవం చాలా బ్రహ్మాండంగా జరిగింది.**

పాఠశాల ప్రాంగణమంతా రంగురంగుల కాగితాలతో, లైట్లతో కళకళలాడుతోంది.

అయిదేళ్ళలోపు పసిపాపలంతా పాలబుగ్గల అమాయక వదనాలతో, అందంగా ఉన్న ఒకేరకం డ్రెస్సులో సరయిన వరుసల్లో నిలబడి ఉన్నారు. మరోవంక షామియానా క్రింద తల్లిదండ్రులంతా సీట్లల్లో కూర్చుని తమ తమ సంతానంవంక అబ్బురంగా చూసుకుంటూ రంగురంగుల కలల్లో తేలిపోతున్నారు.

సూర్యారావు, సుశీలలకయితే ఊహాప్రపంచంలో తమ బాబు కలెక్టరులానే కనిపిస్తున్నాడు.

విద్యాశాఖామాత్యుల వారు రిబ్బన్ కత్తిరించి కరతాళ ధ్వనుల మధ్య ప్రారంభోత్సవం గావించి- 'ఇలాంటి పాఠశాలలు ఇంకెన్నో ప్రారంభం కావాలని దొనేషన్లను త్వరలో రద్దుచేస్తామని- అరిగిపోయిన రికార్డు డైలాగును వల్లించి వెళ్ళిపోయారు.

తమ గుండెల మీద నుంచి ఏదో బరువు దింపుకున్నట్లుగా, ఇక తమ పిల్లలు పెద్ద పెద్ద ఆఫీసర్లు అయిపోయినట్లుగానే భావించుకుంటూ నిశ్చింతగా తిరిగి వస్తున్నారు తల్లిదండ్రులు. వాళ్ళతో బాటే సూర్యారావు, సుశీలలూను!

* * *

**ఆ రోజు సరిగ్గా పది గంటలకు మొదలైంది వర్షం.**

ఆపరకే స్కూలుకు వచ్చేశారు పిల్లలంతా. అలా మొదలైన వర్షం ఎడతెరపి లేకుండా పడుతూనే ఉంది.

మధ్యాహ్నం దాటినా వర్షం తగ్గక పోయేసరికి ప్రిన్సిపాల్‌లో కంగారు మొదలైంది. వర్షానికి టెలిఫోన్ కూడా పని చేయడంలేదు. ఇళ్ళ దగ్గరున్న మాతృమూర్తులు తమ పిల్లలు ఈ వర్షంలో ఎలా వస్తారా అని ఆలోచిస్తున్నారు. 'స్కూలు రిక్షాల్లోనే వస్తారుగా, అయితే కాస్త తడుస్తారు' అని ఆ వెంటనే సరిపెట్టుకుంటున్నారు.

వర్షం పడే విధానాన్ని రెండు రకాలుగా చెప్పుకోవచ్చు. మొదటి రకంది ఉధృతంగా కొంతసేపు కురిసి మరికొంతసేపు మధ్యలో వ్యవధినిచ్చి మళ్ళీ ఉధృతంగా కురుస్తుంది. చెరువుల్లోకి నీళ్ళు రావాలనుకునే వ్యవసాయదారులు ఇలాంటి వర్షాన్ని కోరుకుంటారు. రెండో రకం వర్షం ముసురుగానే కురుస్తున్నా ఒకే మోస్తరుగా, ఎడతెరిపిలేకుండా చాలా సేపటివాకా కురుస్తూనే ఉంటుంది. దుక్కి దున్నడానికి భూమి తడవాలని కోరుకునే వ్యవసాయదారులు ఈ రకం వర్షాన్ని "నాన్పుడు వాన"గా పేర్కొంటారు. అయితే మట్టి ఇళ్ళు గలవారు మాత్రం ఈ నాన్పుడు వానకు ఎంతో భయపడతారు.

సరిగ్గా ఈ రోజున అదే 'నాన్పుడువాన' కురుస్తోంది. తరాలక్రింద నిర్మించబడిన ఆ స్కూలు బిల్డింగు గోడలన్నించి చెమ్మ ఊరుతోంది. పైకప్పు సైతం నాని చెమ్మగిల్లుతుంది.

ప్రిన్సిపాల్‌లో వణుకు మొదలైంది. అసలా బిల్డింగు అద్దెకిచ్చేప్పుడే దాని యజమాని చెప్పాడు— "వద్దండి. అది స్కూలు పెట్టడానికి పనికిరాదు. పైకి అలా కనిపిస్తుంది కాని పూర్తిగా శిథిలమైపోయింది. అటువంటి బిల్డింగులో స్కూలు పెట్టడానికి పర్మిషన్ కూడా ఇవ్వరు."

"పర్మిషన్ విషయం నేను చూసుకుంటాను గానీ అద్దె విషయం సెటిల్ చేయండి. వచ్చే వేసవిలో రినోవేషన్ చేయిద్దాం" అని ఒప్పించాడు ప్రిన్సిపాల్.

మూడున్నరకు స్కూలు వదిలిపెడతారు. యాజమాన్యం ఏర్పాటు చేసిన రిక్షాలు మూడు గంటలనుంచే రావడం మొదలుపెడతాయి కాని వర్షం కారణాన అవి వస్తున్న జాడ లేదు. నిమిషానికోమారు గడియారం వంకా, పైకప్పు వంకా చూస్తున్నాడు ప్రిన్సిపాల్.

మూడుంబావుప్రాంతంలో ఒక్కసారిగా ఆ పురాతన భవనపు గోడలు కదిలినట్లయినాయి. ఆ వెంటనే వెనుకవైపు గదుల నుంచి దడదడ మన్న శబ్దం వినిపించింది. ఆ శబ్దంలో పసిపిల్లల ఆర్తనాదాలు కలిసిపోయాయి.

మిగతా గదుల నుంచి పిల్లలు, టీచర్లు పరిగెత్తుకు రావడానికి ప్రయత్నిస్తున్న సందడి మొదలయింది. కంగారుగా ప్రిన్సిపాల్ లేవబోయాడు. కానీ అప్పటికే ఆలశ్యమైపోయింది! భవనమంతా ఒక్కసారిగా కుప్పకూలిపోయింది!!

నూట యాభై మంది తల్లి దండ్రులు నిర్మించుకున్న సుందర స్వప్నాలూ, రంగు రంగుల ఊహలూ, బంగారు భవిష్యత్తులూ అన్నీ ఆ పురాతన భవనపు శిథిలాలలో—

దయనీయంగా!

భయానకంగా!!

బీభత్సంగా!!!

—గంగుల వరసింహారెడ్డి

---

తెలుగు వారికి ఒకరంటే ఒకరికి పడదు. అసూయ, జలసీ ఎక్కువ. భమిడిపాటి కామేశ్వర రావుగారి నాటకం 'క'-'చ'-'ట'-'త'-'ప'-'య' లో ఒకడు కుళ్ళి కుళ్ళి ఏడుస్తూ వుంటే రెండవవాడు, 'ఎందుకురా ఏడుస్తున్నావ్' అని అడుగుతాడు. దానికి అవతలివాడు - 'వాడు పుస్తకం రాశాడు. ఆ పాటి వెధవ పుస్తకం నేను రాయలేనా? వాడికి పేరొస్తుంది. వాడు బాగుపడిపోతాడు, అందుకని," అన్నాడు.

—— సేకరణ: శ్రీ పురాణం సుబ్రహ్మణ్య శర్మగారు. ——


• 3 LOCATIONS • CALL FOR HOURS

AMERICA INDIA TRADERS INC.
INDIAN GROCERIES

ISELIN HOURS
MON.-FRI. . 3:30-8
SATURDAY . . 11-5
SUNDAY . . . . 11-5

WE CARRY SHAMIANA SWEETS FOR PARTIES!

Sign Of Quality Products

NEWARK
799 SANFORD AVE.
NEWARK, N.J. 07106
(201) 374-7878

NEW YORK
139 DIVISION ST.
OFF CANAL STREET
NEW YORK, N.Y. 10002
(212) 349-6378

ISELIN
1355 OKATREE RD.
ISELIN, N.J. 08830
(201) 283-2142

038450285

# లోకం తీరు

ప్రతిభా భారతి

**నాలుగేళ్ళ కాంతి, ఆరేళ్ళ హరి సీరియస్‌గా కూచొని టి.వి.లో 'లిటిల్ రాస్కెల్స్' షో చూస్తున్నారు. మధ్య మధ్యలో హరి వెక్కిళ్ళు పోతున్నాడు. బాగా ఎఱ్ఱగా వాతలుతేలిన చెంపను చేతితో తడుముకొంటూ కన్నుల్లో నీరు తుడుచుకొంటూ టి. వి. వైపు కళ్ళు అప్పజెప్పి కూచున్నాడు.**

**కాంతి బిక్కు బిక్కుమంటూ టి. వి. వైపు కొంతసేపు అన్నయ్య వైపు కొంతసేపు చూస్తూ భయపడిం దానికిమల్లే విశ్శబ్దంగా కూచుంది. ఎందుకో మరి పాప బుగ్గలమీద కన్నీటి చారికలు వచ్చాయి.**

శారద సీరియస్‌గా వంట చేస్తున్నది. మధ్య మధ్యలో టిష్యూతో కన్నీళ్లు అద్దుకొంటూ వున్నది. ప్రభాకర్ అంతకన్నా సీరియస్‌గా డైనింగు టేబులు దగ్గరకూర్చొని 'షికాగో ట్రిబ్యూన్' చదువకపోయినా అటూ ఇటూ పేజీలు తిప్పేస్తున్నాడు.

వంటపని పూర్తిచేసుకొని శారద పిల్లలున్నవేపు వెళ్ళింది. హరి శారదను చూశాడు ఇక ఏడుపు ఆపుకోలేక చేతులో మొహం దాచుకొని గట్టిగా ఏడ్చాడు శారద హరిని వడిలోకి తీసుకొంది. "ఏడవకు నాన్నా! మా బుజ్జి కదూ! ఏదీ ఇలా చూడు" అంది పూడుకుపోయిన గొంతుతో హరితల ఎత్తాడు. మొహం నిండా కన్నీటితో తడిపిపోయి రెండు చెంపలూ ఎర్రగా కందిపోయి వున్నవి. శారదకు కడుపులో కెలికినట్లయింది. ఎంతో పచ్చగా ముద్దుగా వుండే మొహం అలా చూడవలసి వచ్చినందుకు పట్టరాని దుఃఖం వచ్చింది. హరిని చేతుల్లోకి తీసుకొని కళ్ళుమూసుకొంది ఎంతోబాధతో. మూసిన కళ్ళనుండి వేడివేడి కన్నీటి బొట్లు జల జల రాలాయి. ఇదంతా చూచి కాంతి కూడా బిగ్గరగా ఏడవటం మొదలుపెట్టింది. ప్రభాకర్ ఏదో తప్పు చేసినవాడికి మల్లె మొహం దించుకొన్నాడు.

శారద హరిని వదిలి గబగబ లేచి పిల్లలిద్దరినీ ఓదార్చి బాత్‌రూమ్‌కు తీసుకువెళ్ళి మొహాలు కడిగింది తలలు దువ్వి డైనింగు టేబులు దగ్గరకు తీసుకువచ్చింది. శారద టేబులు మీద అన్నీ అమరుస్తూ వుంటే కాంతి. హరి కుర్చీలు ఒక మూలకు జరుపుకొని కూర్చున్నారు. ప్రభాకర్‌కు దూరంగా శారద మౌనంగా పిల్లలిద్దరికీ ప్లేట్లలో అన్నం పెడుతున్నది. ప్రభాకర్‌కు వాళ్ళు ముగ్గురూ ఒకటయి తనను విరోధిని చూసినట్లు చూస్తున్నారనిపించింది. నెమ్మదిగా హరి వైపు చూశాడు. అంతవరకు వాళ్ళ నాన్నను దొంగ చూపులు చూస్తున్న హరి కళ్ళు చిట్లించుకొని బుంగమూతి పెట్టి తల యింకొక వైపు త్రిప్పుకొన్నాడు. కాంతి కూడా అటు వైపు తిరిగిపోయింది. పిల్లలిద్దరి చేష్టలకు ఒక క్షణం నవ్వు వచ్చి చిన్నగా నవ్వి తన కుర్చీని పిల్లల దగ్గరగా జరుపుకున్నాడు.

ఈసారి హరి తన ప్లేటువైపు చూస్తూనే క్రిందుగా వాళ్ళ నాన్నవైపు చూడసాగేడు. అది కనిపెట్టి ప్రభాకర్ "దొంగ" అంటూ హరిని రెండుచేతుల్తో పట్టుకొని ముద్దుపెట్టుకొన్నాడు. ఒక్కసారి అన్నీ మరిచి హరి కిలకిలమన్నాడు. పాప కూడా నవ్వింది. శారద ప్రభాకర్‌వైపు చూసింది. అతడు గర్వంగా భార్య కేసి చూశాడు. అయినా శారదకు నవ్వు రాలేదు. ఇందాకటి సంఘటనే మనస్సులో మెదులుతున్నది. నిశ్శబ్దంగా తన పని తను చేసుకుపోతున్నది. ఒక్కక్షణం ప్రభాకర్ మనస్సు చివుక్కుమనిపించింది శారద ప్రవర్తనకు. అయినా వాతావరణం ముందుకన్న కాస్త మెరుగు కావడంవల్ల పిల్లల్ని విదానంగామాటల్లోకి దించాడు.

శారద పిల్లల్ని. భర్తను చూస్తున్నది. హరికి యింతవరకు దెబ్బలతో కందిన మొహం మామూలు అవనేలేదు. అయినా నవ్వుతూ హాయిగా అన్నీ మరచి వాళ్ళ నాన్నతో ఆ కబుర్లలో పడిపోయాడు. అందుకే అంటారేమో పిల్లల మనస్సుల్లో దేవుడుంటాడని. ప్రభాకర్ ఎంతో ఆత్మీయంగా కొడుకు తల నిమురుతున్నాడు. "డాడీ! యిక ఆ అంకుల్ మనింటికి రావద్దు" అన్నాడు వున్నట్టుండి. భార్యాభర్తలిద్దరూ ఒక్కసారి వులిక్కిపడి ఒకరి మొహం ఒకరు చూసుకొన్నారు. అంతలో ప్రభాకర్ తేరుకొని "తప్పు నాన్నా! అలా అనకూడదు. అంకుల్ పెద్దవాడు" అన్నాడు.

ఇక శారద ఉండబట్టలేక ఏమిటండీ తప్పు? వారు చెప్పిందే కరెక్టు. నేనూ మీకామాటే ఖచ్చితంగా చెప్పాలనుకుంటున్నాను. అతడిహ మనింటికి రానవసరం లేదు" అంది. ఆమె ధోరణికి చాల ఆశ్చర్యపోయి "శారదా!" అన్నాడు. "ఎందుకలా ఆశ్చర్యపోతారు? మళ్ళీ చెబుతున్నాను. నేనన్నా, నా పిల్లలన్నా విలువలేని వాళ్ళు నా యింటికి రానవసరంలేదు" అంది. పిల్లల ముందు వాదన చేయడం ఇష్టంలేక "ఏమిటి శారదా నీ ధోరణి చిన్న పిల్లల్ని మించిపోయింది? త్వరగా అన్నం వడ్డించు. నమూ తిని పిల్లల్ని అలా బయటకు తీసుకువెళ్ళ వద్దాం" అన్నాడు.

ఇంతజరిగి ప్రభాకర్ తనవే మందలించడం శారదకు కోపం తెప్పించింది. ఆ విసురు రెఫ్రిజిరేటరు మీద. గిన్నెలమీద కొంతసేపు చూపింది. ఎంతకూ శారద పనిలో నుంచి తెమలకపోయేసరికి "త్వరగా బయలుదేరు శారదా" అన్నాడు. "నాకు ఎక్కడికీ రావాలని లేదండీ. కావాలంటే పిల్లల్ని తీసుకొని మీరు వెళ్ళరండి" అంది. "హతోస్మి"! అనుకొన్నాడు ప్రభాకర్. "ఈ శారదకు కోపం వస్తే పోగొట్టడం ఒక పట్టాన వీలు పడదుగద. మొండిఘటం" అనుకున్నాడు. పిల్లల వంక తిరిగి "ఓ. కే. కిడ్స్. మనం ఇప్పుడు ఎక్కడికీ వెళ్ళడం లేదు. మీ అమ్మ కోప గృహంలో చేరిందీ రోజు. అందుకని మన ఆటలన్నీ ఇంటిలోనే" అంటూ ఫామిలీరూములోకి వెళ్ళాడు. కాంతి గబగబ వెళ్ళి వుడెన్ బ్లాక్సు తెచ్చి "రాజీ. మనం ఎంచక్కా ఇల్లు కట్టుకొందాం" అని వచ్చింది. హరి పజిల్స్ తెచ్చుకొన్నాడు.

ప్రభాకర్ వాళ్ళిద్దరినీ గమనిస్తూ పేపరు చదువుకొంటున్నాడు. శారద సీరియస్‌గా సోఫాలో కూర్చుని ఏదో చూస్తున్నది. ఇందాకటి సంఘటన ప్రభాకర్ మనస్సులో కూడా మెదలకపోలేదు అయితే కొందరుంటారు. తమ సంతోషం కోసం ఇతర్లు బాధపడినా లెక్కచేయరు. మరి కొందరు తాము ఎంత బాధపడినా ఎదుటివారిని సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తూవుంటారు. ఈ రెండవకోవకు చెందినవాడు ప్రభాకర్.

మంచిలో కూడా అతి మంచితనం కలవాడు. అంతకన్నా మెత్తని హృదయంగలవాడు. ఒక్కొక్కసారి యీ అతి మంచితనం కూడా అంత మంచిది కాదు. ఎందుకంటే తమ వలన ఎదుటివారు ఎంతయినా బాగుపడతారు. మరెన్నయినా లాభాలు పొందుతారు. వీళ్ళ స్నేహంలో ఎన్నయినా సాధించుకోగలరు. కానీ యిటువంటి మంచితనం ఇంటి వారి యెడల మటుకు శూన్యం అవుతుంది. ఇతర్ల సంతోషం కోసం ప్రాకులాడుతున్నపుడు తన వాళ్ళు కోల్పోయే సంతోషం యీ మంచి బుర్రలకు తోచవు. తోచినా నత్తింగ్ ఈజ్ సీరియస్ అనుకొంటారు.

శారద మనస్తత్వం ప్రభాకర్ మనస్తత్వానికన్నా కొంత భిన్నంగా వుంటుంది. మంచితనం వుండవలసిందే. అది ఎంతవరకంటే మన సాంఘిక. వ్యక్తిగతమయిన సుఖ సంతోషాలకు భంగం కలుగనంతవరకు అనుకుంటుంది. అదే అప్పుడప్పుడు ప్రభాకర్‌తో వాదిస్తూంటుంది.

పాప ఇల్లు కట్టడం పూర్తి చేసింది. హరి యింకా పజిల్సు పెట్టడం కుదరక అవస్థ పడుతూనే వున్నాడు. "డాడీ. నా ఇల్లు పూర్తయింది. మీరేమో అమ్మను వంట చెయ్యమను. ఆరోజు మీరు ఇంటిలోకి వెళ్ళడానికి అందరినీ పిలిచారే! అలాగ నేనూ పిలవాలి అంటూ హడావుడిపడి పోతున్నది. హరి గబుక్కున కాంతి దగ్గరకు వచ్చి "చెల్లీ! ఎవర్ని పిలిచినా ఇందాక వచ్చిన అంకుల్‌ను మటుకు పిలవకు" అన్నాడు. అలాగేనంటూ పాప అటూ ఇటూ నుసుమ్యం కోసం వెదకుతున్నట్టు ఇమిటేట్ చేస్తున్నది. హరి మాటలకు మళ్ళీ ఒకసారి భార్యాభర్తలిద్దరూ ఒకరిమొహంలోకి ఒకరు చూసుకొని నిశ్శబ్దంగా కూచున్నారు.

పసివాడు మనస్సులో ఎంతగా బాధపడకపోతే యింత గట్టిగా గుర్తు పెట్టుకొని మరిమరీ చెబుతాడు అనిపించింది శారదకు. హరిని దగ్గరకు పిలిచి తల నిమురుతూ వడిలో పడుకోబెట్టుకుంది అలాగే నిద్దురపోయాడు. నిద్దట్లో కూడా అప్పుడప్పుడు వెక్కిళ్ళుపోతున్నాడు. కందిపోయిన చంపను మరొక్కసారి తడిమి చూచింది రామారావు మనస్సులో మెదిలాడు. సంవత్సరం క్రితం ప్రభాకర్ తీసుకువచ్చాడు ఒకరోజు. ఇతను నేను పని చేస్తున్న ఆఫీసులోనే పనిచేస్తున్నాడు. పేరు రామారావు. ఇంటి భోజనం తిని చాలాకాలమయిందట. ఇక్కడ ఎవరూ తెలిసిన వారు లేరట అంటూ పరిచయం చేశాడు తను కూడా ఆనందంగానే ఆహ్వానించింది. తోటి భారతీయుడు. అందునా తమ ప్రాంతం తమ భాష అనేసరికి తనకూ చాలా సంతోషం కలిగింది. ఆత్మీయంగా పలకరించి అన్నం పెట్టింది. అతను కూడా కలుపుగోలుగానే వున్నాడు ఉన్నంతసేపు బాగా కబుర్లు చెప్పుకొన్నారు. అతను వెళ్ళేటప్పుడు మీకు రావాలనిపించినప్పుడంతా వస్తూ వుండండి. మీకంటూ వేరుగా చేసేవేమీ వుండదు. మాకు వండుకున్నదే మీరూ తినవచ్చును అంటూ సాగనంపింది. అప్పటి నుంచి తరచూ అతడు వస్తూ వుండడం జరుగుతున్నది. తరచూ అనేకన్నా వారంలో నాలుగు రోజులు యిక్కడేఅంటే బాగుంటుందేమో శారదకయినా సందడిగానే వుంటున్నది.

కానీ వచ్చిన చిక్కంతా అతడు అలా రావడం. తినటం. కబుర్లు చెప్పుకోవటం వెళ్ళడం వరకే వుండిపోతే బాగుండేది. అలా కాకుండా లేని చనువును తీసుకోవడం ప్రారంభించాడు అదీ పిల్లల విషయంలో ఎంతసేపూ విమర్శించడం మొదలుపెట్టాడు. చీటికిమాటికి వీళ్ళు సరిగా పెరగడం లేదండీ సరియైన పద్ధతులు నేర్చుకోవడం లేదు అనేవాడు. మొదటమొదట శారదఏదోలే అని సరిపెట్టుకొనేది. కానీరానురాను అతను రావడమే పిల్లల్ని తప్పులుపట్టడానికే అన్నట్టుగా ప్రవర్తించేవాడు

ఒకరోజు ప్రభాకర్ రామారావు భోజనానికి కూర్చొన్నారు తను టేబులుమీద అన్నీ సర్దుతూ వున్నది. కాంతి కెవ్వున అరిచింది. శారద గబగబ పరుగెత్తుకెళ్ళింది ఏమిటంటే హరి కలరు పెన్సిలు లాక్కొన్నాడు అంటూ గుక్కలు పట్టి ఏడ్చింది. హరికి నచ్చజెప్పి ఆ పెన్సిలు కాంతికి తీసియిచ్చి వచ్చింది. ఇంతలో అతను తింటూ శారదవైపు చూసి మీ పిల్లలకు మరీ అల్లరి ఎక్కువయి పోతున్నదండీ. మీరు కొంత శ్రద్ధ చేయాలి— అన్నాడు. తనకు మనస్సు చివుక్కుమనిపించింది. అయినా ఏమీ అనలేదు.

ఇంకొకమారు తను తెలిసినవారిని కొంతమందిని భోజనానికి పిలిచింది అందరూ భోజనాలయిన తరువాత కూర్చుని పేకాడుకొంటున్నారు. టయిము పదిగంటలు పైనే అయింది హరి వచ్చి మమ్మీ నన్ను పడుకోబెట్టు అని పిలిచాడు. తను ఆట మధ్యలో వున్నది. కొంతసేపు వుండు నాన్నా! అన్నది వాడికి బాగా నిద్దుర వచ్చినట్టుంది. కాదుమమ్మీ ఇప్పుడే రావాలి అంటూ తనను లాగుతున్నాడు. ప్రక్కనేవున్న ఆమెను తన పేకనిచ్చి ఆడుతూ వుండండి ఇప్పుడే వస్తాను అని లేచింది. అప్పుడు రామారావు తననిచూచి మీరు మరీ గారాబం చేసి మీ పిల్లలను చెడగొడుతున్నారండీ ఆ పిల్లలంతా ఆడుకోపడంలేదా అన్నాడు. తనకు నిజంగా చాలా బాధకలిగింది అందరి ముందూ తనని పట్టుకొని అలా అనేసరికి ఎంతోరోషం వచ్చింది పిల్లవాడికి నిద్రవస్తే పడుకోబెట్టమని అడిగితే కూడా అదీ అల్లరేనా అనిపించింది. మాట్లాడకవూరుకొంది.

మరో రోజు పిల్లల్ని తీసుకొని గ్రేట్ అమెరికాకు వెళదామనుకొంటుంటే నేనూ వస్తాను ఏం తోచడంలేదని వచ్చాడు. అందరూ కలిసి గ్రేట్ అమెరికా వెళ్ళారు రైడ్సు చూసి పిల్లలు చాలా ఉత్సాహపడ్డారు. ఎంతమందో పిల్లల్ని తీసుకొని వచ్చారు. అది ఒక పెద్ద బాలల లోకంలా వున్నది. హరి బాగా ఎక్సయిట్ అయిపోయాడు. కావలసినన్నిమార్లు అన్ని రైడ్సు తిరిగారు. మధ్యాహ్నం అయేసరికి బాగా ఎండ మాడుతున్నట్లనిపించింది. అమెరికాలో ఎండలుండవనుకుంటాముగానీ ఒక్కొక్కసారి బయట ఇండియాను మించిపోయినట్లుంటుంది. ఎక్కడబడితే అక్కడ ఎయిర్‌కండిషన్లు వుండబట్టి సరిపోయింది. లేకుంటే యిక్కడా ఒక్కోసారి భరించరానంత వేడిగా వుంటుంది. పిల్లలిద్దరూ బాగా అలసిపోయారు. ఆకలి అంటూ మొదలుపెట్టారు. అక్కడే చిన్న షెల్టరు క్రింక హాట్ డాగ్స్. హోమ్ బర్గర్సు అమ్ముతున్నాడు. వెళ్ళి వాళ్ళకు కావలసినవి పెట్టించి అందరూ లంచ్ ముగించారు.

కొంతసేపు ఎక్కడయినా కూచుందాం తరువాత మొరలు చెప్పవచ్చును అన్నాడు రామారావు. పిల్లలకు తినగానే మళ్ళీ మామూలు ఉత్సాహం పుంజుకొంది. డాడీ! పద డాడీ కప్పు అండ్ సాసర్ రైడును స్టార్టు చేస్తున్నాడు అని తొందర పెట్టారు. "ఇప్పుడే కదోయ్ తిరిగింది. కాసేపు కూచొని తరువాత వెళ్ళవచ్చును అని విసుక్కొన్నాడు రామారావు. హరి చిన్నబుచ్చుకొన్నాడు. "అవును హరీ! కాసేపు రెస్టు తీసుకొని మళ్ళీ వెళదాం" అన్నాడు ప్రభాకర్. హరి వినలేదు. పిల్లలు ఛాన్సు వచ్చినప్పుడు బాగా ఆడుకోవాలని అనుకొంటారు. అపార్టుమెంటులో ఎటూ గంతులెయ్యడానికి వీలుండదు. తీరిందే యీ రోజు. బయటకు వచ్చినప్పుడయినా వాళ్ళ సంతోషం ఎందుకు పాడుచెయ్యాలని మీరెళ్ళ కూచుని తరువాత

రండి. యీలోపు పిల్లల్తో నేను వెళతాను అంది శారద. "మీరేమీ అనుకోనంటే నేనొకటి చెబుతాను శారదగారూ పిల్లల్ని వీలయినంతమటుకు కంట్రోల్‌లోవుంచాలి. వాళ్ళ యిష్టం వచ్చినట్టు మనం ఆడటం మొదలుబెట్టినామంటే ఎందుకూ కొరగాకుండా పోతారు. మొక్కయి వంగనిది మానయి వంగుతుందండీ యింత సేపు తిరిగాము. కొంత సేపు వాళ్ళని కూర్చోబెట్ట లేరూ?" అన్నాడు రామారావు.

ఏమిటితడి అధికారం అనిపించింది శారదకు. అసలు పిల్లలు ఆడక పెద్దవారు ఆడాలనుకుంటారా? గంతులు వెయ్యాలని అనుకోవడం పిల్లల సహజగుణం. బాగా పెద్ద వారయిం తరువాత గంతులేస్తుంటే వాళ్ళకు మానసిక రోగం ఏదో వుండివుంటుందని అనుకుంటాము. అలాగే పిల్లలుగా వున్నపుడు వాళ్ళు గంతులేసి ఆడుకొనక పోతేనే మానసిక రోగం వుందనుకోవాలి. ఇప్పుడు తన పిల్లల్లో ఏ అబ్‌నార్మాలిటి యితనికి కనిపించింది? అని బాగా రోషం వచ్చింది. "తీసుకు వచ్చిందే యీ రోజు యిలా తిప్పడానికి వెళ్లాము. అందులో చెడిపోవడం ఏముందండీ!" అన్నది శాంతంగానే. "ఏమో బాబూ! వాళ్లు మీ పిల్లలు ఎంతయినా అందరికి యిలా చెబుతానా? మీరంటే నాకు భేదంలేదు గనుక చెబుతున్నాను. మీరు మరీ గారాంచేస్తున్నారేమో అనిపిస్తున్నది" అన్నాడు హరేమో నిలువనివ్వకుండా తనని లాగుతున్నాడు. ముందే తనకు అతని మాటలకు మనస్సులో ఎంతయినా విసుగ్గా వున్నది. పిల్లలు రా మమ్మీ! వెళదాం అని మారాం చేస్తుంటే పిల్లలమీద తనకు పిచ్చికోపం వచ్చింది. తను ఎక్కడుండి ఏమి చేస్తుందీ అన్నీ మరచిపోయింది. హరిని బరంకొట్టి రెండు అంటించేసింది వెధవా! కాసేపుఆగలేవురా!" అంటూ. అనుకోకుండా దెబ్బలు తగిలేసరికి హరి బిగ్గరగా ఏడ్వటం మొదలుబెట్టాడు చుట్టూ వున్న అమెరికన్లు వింతగా చూస్తున్నారు. వాళ్ళు పదిమందిలో వున్నపుడు పిల్లల్ని ఇలా కొట్టుకోరు. ఏదయినా విసిగిస్తే ఓపిగ్గా సమాధానపరుస్తారు. ప్రభాకర్ వెళ్ళి హరిని బుజ్జగించ ప్రయత్నించాడు. ఎప్పుడూ అమ్మానాన్నల దగ్గర దెబ్బల రుచి ఎరుగని హరి రోషంతో మరింత గట్టిగా ఏడ్పు మొదలుబెట్టినాడు.

"పోనీలే ఏడ్పు నిలిపివెయ్యి హరీ.మనం ఇప్పుడే కప్పు సాసర్ రైడుకు వెళదాం. మా నాన్న కదూ. చుట్టూ జనం చూడు ఎంత వింతగా చూస్తున్నారో అలా నలుగురిలో ఏడ్వవచ్చా!" అని ప్రభాకర్ ఎంత చెప్పినా హరి ఏడుపు మానలేదు. 'వెళదాంరా' అని ప్రభాకర్ ఎత్తుకోబోతుంటే పట్టు విడిపించుకొని క్రిందకు జారుతూ గిల గిల తన్నుకోవడం మొదలుబెట్టినాడు

"నేను చెప్పలేదండీ! శారదగారు మరీ పాడు చేస్తున్నారు పిల్లల్ని. ఎంతయినా తల్లిఅంటే కళ్ళభయం వుండాలి. మేము ఆరుగురం పిల్లలం. మా నాన్నగారు ఎప్పుడూ మా విషయం పట్టించుకొనేవారు కాదు. అంతా మా అమ్మే చూసుకొనేది. అమ్మ ఎప్పుడయినా అలా కళ్ళతో చూస్తేనే హడలిపోయేవాళ్ళం. అలా పెంచాలి. మరీ మీరు భయంలేకుండా పెంచుతున్నారు"అని ఒక ప్రక్క లెక్చరుమొదలు బెట్టాడు రామారావు.

అసలే చిరాగ్గా వున్నారు శారద. ప్రభాకర్. ఒక ప్రక్క ఎండ వేడిగా వున్నది. గాలే ఆడటం లేదు. హరి మారాము. వీటితోనే సతమత మవుతుంటే రామారావు మాటలు మరీ నిప్పుకు ఆజ్యం పోసినట్టు మండిపోయాడు ప్రభాకర్ "వెధవ. వీడిని యిలా కాదు రైడు లేవు. ఏమీ లేవు. శారదా పాపను తీసుకో. ఇక చాలు యివాల్టి సరదాలు. పదండి ఇంటికి వెళదాం" అన్నాడు' ఆ మాట విని హరి మరీ ఆగడం మొదలుబెట్టాడు. హరిని గట్టిగా రెక్కవిరిచి పట్టుకొని కొంతదూరం తీసుకువెళ్ళి మనుష్యులు లేకుండా చూసి "గొంతులో నుంచి శబ్దం వచ్చిందంటే నరికేస్తాను జాగ్రత్త. ఏడ్పు నిలుపుతావా? నిలుపవా?" అని చంపకు పట్టి ఛెళ్ళు ఛెళ్ళు మనిపించాడు శారద పరుగెత్తుకొని వచ్చి ప్రభాకర్ చేయిపట్టి ఆపింది. తండ్రి చేతి దెబ్బలు తగిలేప్పటికి హరి ఒక్క చచ్చిపోయి ఏడ్వటం ఆపేశాడు. ఎంతో కోపంతో పిల్లల్ని కారులో వేసుకొని ఆ మధ్యాహ్నానికే అన్నీ కటిపెట్టిఇల్లు చేరుకొన్నారు కారులో కూడా మహానుభావుడు పిల్లల పెంపకం గురించి ఎంత శ్రద్ధ చేయవలసింది. వాళ్ళ అమ్మ ఎలా పెంచేదీ. అన్నీ ఏకరువు పెడుతూనే వున్నాడు. అప్పుడు శారద అనుకొంది. "ఎలా పెంచినా నా పిల్లల్ని నలుగురిలో ఎలా సభ్యతగా వుండాలో నేర్పి పెంచుతాను. మీ అమ్మలాగ ఊరివాళ్ళ మీదపడి వాళ్ళ సంతోషాన్ని జుంగలాగ పాడుచేసేటట్లు మాత్రం పెంచను" అనుకొంది మనస్సులో కసిగా. అతడంటే చాల అసహ్యం పుట్టింది. ఆరోజు నుంచి అతడు ఇంటికి వస్తాడంటేనే గుండెలు అరచేతుల్లో పెట్టుకొని వున్నట్టుంటుంది.

అప్పటినుంచి అతడు ఎప్పుడు వస్తానన్నా ఏదో పని వుందని చెప్పింది. అతడు మనింటికి వద్దు అని భర్తకు చెబుతూనే వుంది. ఈ అపర సత్య సంధుడు వస్తానంటే పనివుందని ఎలాచెప్పమంటావు శారదా? అంటాడు. అతడు రాక మానడమూ లేదు. వచ్చినపుడంతా పిల్లలకు ఏదో ఒకరకంగా దెబ్బలు తగలడం అంతకన్నా తగ్గడమూ లేదు.

మళ్ళీ యీ రోజు వచ్చాడు. అతడు వస్తూనే పిల్లల్ని వాళ్ళ గదిలోకి పంపింది. తనుకూడా వెళ్ళి కొన్ని గేమ్స్ అరేంజిచేసి "మీరు ఇవి ఆడుకొంటూ వుండండి. మా బంగారు కొండలు. మమ్మీ పిలిసేగానీ క్రిందకు రాకూడదు తెలుసా!" అని చెప్పి తను వెళ్ళింది. "ఇవ్వాళ ఇల్లు చాలా నిశ్శబ్దంగా వున్నదే. ఏరీ మీ సుపుత్రికా సుపుత్రుడు"అన్నాడు రామారావు.తనుకూడా ఈ మధ్య కొంతకటువుగానే సమాధానమివ్వడం నేర్చుకొంది. "సుపుత్రుడు. సుపుత్రిక కాక ఏమిటండీ? కాకి పిల్లలు కాకికి ముద్దు" అని తన పనులు తాను చేసుకోవడంలో లీనమయింది.

ప్రభాకర్ రామారావు ఫామిలీ రూంలో కూర్చొని మాట్లాడుకొంటున్నారు. తను వాళ్ళకి కాఫీ పెడుతున్నది. టి. వి. లో బేస్ బాల్ గేమ్ వస్తున్నది. ఇంతలో పిల్లలిద్దరూ పైనుంచి గంతులేసుకుంటూ దిగివచ్చారు. "లిటిల్ రాస్కెల్స్ చూడాలి" అంటూ. తనకు కడుపులో మంట పడ్డట్టు అయింది. ఏమిటో ఈ మధ్య తన ఇంటిలోనే తను ఇతర్లకోసం భయపడుతూ బ్రతుకుతున్నట్లనిపిస్తున్నది. ఎవరయినా స్నేహితులుఇంటి వస్తే ప్లజెంటుగా వుండాలి గానీ. ఏమి జరిగితే ఏ తప్పు వస్తుందో అన్నట్లుఫీలయ్యేటప్పుడు ఈ పరిచయాలకు అర్థం లేదనిపిస్తుంది. తను పిల్లల్ని పిలిచే లోపే పరుగెత్తుకెళ్ళి టి వి లో గబగబ ఛానల్స్ త్రిప్పేస్తున్నాడు. "అరే! హరీ! మేము గేము చూస్తున్నాం. మళ్ళీ ఛానల్ మార్చు" అన్నాడు రామారావు."ఊఁహూఁ" అంటూ తల అడ్డంగా త్రిప్పాడు హరి. "అంకుల్ గేము చూస్తారు హరీ తరువాత నీవు చూడవచ్చు గేమ్ పెట్టు" అన్నాడు ప్రభాకర్. ఈమధ్య రామారావు విషయంలో హరి కూడా కొంత ఖాతరులేనట్లు ప్రవర్తిస్తున్నాడు.

పసిపిల్లలకయినా తెలుస్తుంది ముద్దు చేసేవారిని మరువకుండా ఎలా గుర్తుపెట్టుకొంటారో చీటికి మాటికి విసుక్కొనేవారినీ అలాగే గుర్తు పెట్టుకొంటారు. ఒక విధంగా ఆ పసి మనస్సుల్లో ఏహ్యతను పెంచుకుంటారు. అందుకే మొండిగా లిటిల్ రాస్కెల్స్ షో చూడవలసిందే అని పట్టుబట్టాడు.

"అబ్బ మీ పిల్లలు మరీనండి.ఆ విమల గారి పిల్లలు చూడండి! అంత క్రమశిక్షణ ఎక్కడా చూడలేదు వాళ్ళమ్మ అ! అంటే చాలు హడలిపోతుంటారు. అసలు వున్న చోటయినా తెలియదు. ఎవరయినా వాళ్ళ యింటికి గెస్టులు వెళితే వాళ్ళ గదుల్లోకి వెళ్ళిపోతారు. వాళ్ళ అమ్మ నాన్న పిలిస్తే క్రిందకు వస్తారు. చాల తెలివయిన పిల్లలు అలా వుండాలి పిల్లలంటే. మీరు సరిఅయిన కేర్ తీసుకోకపోతేలాభంలేదండీ. అన్నాడు శారద వంక తిరిగి. శారదకు వళ్ళు మండిపోయింది. ఇంటికి వచ్చి అతడు అంత సభ్యతలేకుండా మాటలాడుతుంటే ఏమనాలో తెలియక "అందరూ ఒకేవిధంగా వుండరండీ.ఎలా వుంటారండీ? ఇలాంటి అల్లరి పిల్లలు వుండకేగదా అలాంటి మంచి పిల్లల సంగతి ఈరోజు మీరు యిక్కడ చెప్పగలిగింది" అని గిరుక్కున వెనక్కు తిరిగి వెళ్ళిపోయింది.

ప్రభాకర్‌కు రామారావు మాటలు ఉక్రోషం తెప్పించాయి. మళ్ళీ అడిగాడు హరిని. ఛానల్ మారుస్తావా? లేదా?" అని. హరి అడ్డంగా నిలబడి చేతులలో టి.వి.ని కౌగిలించుకొని "ఊఁహూఁ!" అంటూ తల అడ్డంగా త్రిప్పాడు. ఫలితంగా ఆరోజు బాగా దెబ్బలుపడ్డాయి. అతడేమో పనివుంది మళ్ళీ ఎప్పుడయినా కలుద్దాం అంటూ వెళ్ళిపోయాడు. శారదకు చాల కోపంవచ్చింది. ఇతడు తప్ప తన పిల్లల్ని ఇంత మటుకు ఇలా ఎవరూ విమర్శించలేదు. తన పెంపకం బాగులేదనలేదు. ఇతడి పరిచయం అయిన దగ్గర నుంచి ఇంటిలో మనశ్శాంతే కరువయిపోతున్నట్టున్నది. అసలే ఈ దేశంలో టయిము దొరికేది చాల తక్కువ ఆ వున్న కాలంలోనయినాపిల్లల్ని ముద్దు చేయడానికి. వారితో కాలక్షేపం చేయడానికి వీలుకాకపోతున్నది. ఇతడు వస్తే అన్ని మర్యాదలు చేసి ఇతడిని ఎంటర్‌టెయిన్ చేసి అనవసరంగా పిల్లల్ని బాదుకోవలసి వస్తున్నది.

నిజానికి తన పిల్లలు చాల బుద్ధిమంతులే అయితే పిల్లలన్న తరువాత ఎప్పుడూ ఒక రకంగా ఎలా వుంటారు? అప్పుడప్పుడు వాళ్ళకు కావాలనుకొన్నవి జరిగేదాకా విసిగించడం అనేది ఏ పిల్లలకయినా సహజగుణం ఎవరయినా ఇంటికి వచ్చినవాళ్ళు పిల్లలతో కలసిపోయి కాసేపు సరదాగా వుండే వాతావరణమంతా సరదాగా వుంటుంది. అంతేగాని వచ్చినదగ్గర నుంచి పిల్లల్ని కామెంటు చేయడం మొదలుబెడితే తలిదండ్రులకు విసుగు ఎక్కువయి ప్రతి చిన్నదానికి పిల్లల్ని చిరాకు పరచటం జరుగుతుంది ఎవరినో ఏదో ఎంటర్‌టెయిన్ చేయబోయి అనవసరంగా పిల్లల్ని చెడగొట్టుగొంటున్నది. తన మంచితనం వల్ల పిల్లలకి శిక్ష పడకూడదు. మర్యాదలు తెలియని వారిదగ్గర మర్యాదలు మరచిపోవడమే మంచిది. ఇక మీదట అతడితో వుండే పరిచయానికి స్వస్తి చెప్పాలి అని గట్టిగా నిర్ణయించుకొంది.

ఇదంతా జరిగిన ఆరు సంవత్సరాల తరువాత ఒకనాటి సాయంకాలం ప్రభాకర్ హడావిడిగా వచ్చి "శారదా! రామారావు గారు గుర్తువున్నారు గదూ! మనతోపాటు షికాగోలో వుండేవారు. తరువాత న్యూయార్కు వెళ్ళిపోయారు. ఇక్కడేదో కాన్ఫరెన్సు వుండి వచ్చారట. హోటల్ నుంచి ఆఫీసుకు కాల్ చేశారు. మనింటికి రమ్మన్నాను. ఈపాటికి వచ్చేస్తూవుండాలి" అన్నాడు. శారద త్వరత్వరగా ఇల్లు కాస్త పైపైనే సర్దింది. "మరి ఇప్పటికప్పుడే అంటే భోజనం ఎలాగండీ? అంది" పరవాలేదులే అందరూ కలిసి పిజా ఏదయినా తెప్పించుకొందాం అన్నాడు. ఇంతలో బయట కాలింగ్ బెల్ మ్రోగింది.

రామారావు ఫామిలీతో వచ్చారు భార్య ఇద్దరు కొడుకులు తలుపులు తియ్యగానే పారామూట్స్‌లాగ వచ్చారు పిల్లలు ఇంటిలోకి. ఇంకా శారదకు. రామారావు భార్యకు పరిచయాలు ముగియనే లేదు. అప్పుడే రిఫ్రిజిరేటరు తలుపు దభీమని తియ్యడం చప్పుడు. ఆ వెనువెంటనే కోక్ సీసా క్రిందబడి బ్రద్దలవడం వినిపించాయి.

శారద అటుగా వెళ్ళింది వడివడిగా. ప్రభాకర్. రామారావు ఆయన భార్య పార్వతి అందరూ లోపలికి వచ్చారు శారద రిఫ్రిజిరేటరులో దిగువన కోక్ సీసాలు వుంచింది. డోరు దభీమని తియ్యడం వలన సీసా క్రింద పడిపోయింది. రామారావు పిల్లలు పగిలిన సీసా వంక చూస్తూ లివింగు రూములోకి పరుగెత్తుతున్నారు. ఆశ్చర్యం! రామారావు. అతని భార్య చూస్తూ నిలబడ్డారే గాని పిల్లల్ని అదేమని అడగ లేదు. శారద సీసా ముక్కలన్నీ తీసివేసి శుభ్రపరచింది.

అందరూ కూర్చుని కొంతసేపు క్షేమ సమాచారాలు మాటలాడుకొన్నారు. పిజా వచ్చింది. అప్పుడు చూడాలి రామారావు పిల్లల హతం. పిజాను ఒకరి ప్లేటులో ఒకరు విసిరివేసుకోవడం. కోక్ పారబోయడం ధనధనమని పరుగులెత్తడం ఒక్క నిముషమయినా శారదకు నెమ్మదిగా కూర్చోవటానికి వీలులేకపోయింది.

తలిదండ్రు లిద్దరూ పిల్లల్ని అదేమని మందలించరు. పైగా రామారావు "మా పిల్లలు చాల ఆక్టివ్ అండీ ఒక్క నిముషమయినా ఒక చోట కూర్చోరు. చాల తెలివి వున్నది. మనం మరీ ప్రతి చిన్న విషయానికి కంట్రోల్ చేస్తే దమ్మ్స్ లాగ తయారవుతారు అని మా ఆమె అంటుంది. అదే నాకూ నిజమనిపిస్తుంది. మా పార్వతి ఎం. ఎ చదువుకొందిలెండి. అందుకే మా పిల్లల్ని ఎప్పుడూ చాల ఆక్టివ్‌గా వుండే ట్టు చూసుకొంటుంది. అన్నాడు గర్వంగా శారద ఏమనలేకముక్కుమీద వేలేసుకుంది. ఏమిటీ ఈ లోకం తీరు అనిపించింది. కాకపోతే ఎప్పుడోఎవరో కవి వ్రాసినట్టుగుర్తు- మన భారతీయ పురుషుల్లో చాలా మందికి తమ భార్యలు తప్ప మిగిలిన వారంతా తెలివి లేని దద్దమ్మలని. అందరికన్నా తమ పిల్లలే గొప్పవారని అనుకొంటారని! అది నిజమేనేమో అనిపించింది. ◉



## ECLIPSES FOR 1984

No matter where these are seen, they are interesting and good to look at. But be very careful when you look at solar eclipse, as you can damage your vision PERMANENTLY if you watch it without sufficient protection to the eye.

There will be 5 eclipses in 1984; Two of sun and three of moon. Technically speaking lunar eclipse can be seen from the 'night' side of the earth; while solar eclipse can be seen only in certain parts of the 'day' side of the earth. Do you know why?

Lunar eclipse on 5/15/84 is best seen in USA beginning at 9pm. The other two on 6/13 & 11/8/84 cannot be well seen in USA. Solar eclipse on 5/30/84 will be best seen in USA, but the one on 11/22/84 will not be seen.

Collected by: K.V.R.

## జోకాళి రామాయణాలు:

రామారావు తన మిత్రుడు గోవిందరావింటికి వెళ్ళాడొకరోజున. ఇంటి ముందు గోవిందరావు కొడుకయిన ఏడేళ్ళ రవి ఓ పీటకు తాడు కట్టి లాగుతూ ఆడుకుంటున్నాడు. "నీ కారు చాలా బావుంది రవీ!" అన్నాడు అతని మావయ్య.

"ఓసి పిచ్చి మావయ్యా! నీకీమధ్య కళ్ళు సరిగ్గా కనబడటం లేదా? ఇది కారు కాదు పీట!" అన్నాడు రవి.

❁

భార్యాభర్తలు చాలాసేపు పోట్లాడుకున్నారు. ఓ గాడిద ఓండ్రపెడుతూ వీధిలో వెళ్తోంది. "మీకూ, దానికీ ఏమీ తేడా లేదు. ఆ గాడిద మీ బంధువేగా!" హేళనగా అంది భార్య.

"నిన్ను పెళ్ళాడాకే కదా అది బంధువయింది" నవ్వుతూ అన్నాడు భర్త.

❁

భార్య : ఏమిటండీ అంతా అలా వెదికేస్తున్నారు?

భర్త : "స్వశక్తి మీద ఆధారపడాలి!" అనే విషయం గురించి ఇవ్వాళ మధ్యాహ్నం నేను సభలో ప్రసంగించాలి. సెక్రటరీ మేటర్ వ్రాసిచ్చాడు. ఆ కాగితం ఎక్కడ పెట్టానో - మర్చిపోయాను.

—అంకం సత్యప్రసాద్, బండారులంక

# భర్తృహరి సుభాషితము

శ్లో. యద్ధాత్రా నిజఫాల పట్టలిఖితం స్తోకం మహద్వాధనం
తత్ప్రాప్నోతి మరుస్థలేపి నితరాం మేరౌచ నాతోధికం
తద్ధీరోభవ విత్తవత్సు కృపణాం వృత్తిం వృథామాకృథాః
కూపే పశ్య పయోనిధావపి ఘటోగృహ్ణాతి తుల్యం జలమ్.
(నీతి శతకము - అర్థ పద్ధతి - 40వ శ్లోకం)

చ. వనజభవుండు నెన్నొసట వ్రాసిన సొమ్ము ఘనంబొ కొంచెమో
వినుమరు భూమికేగిన లభించును మేరువు జేరబోయినన్
ధనమధికంబు రాదు కడు దైన్యము మాను ధనాఢ్యులందున
వ్వన విధి నూతదుల్యముగ వారి గ్రహించు ఘటంబు చూడుమా.
(ఏనుగు లక్ష్మణ కవి ప్రణీతమైన ఆంధ్రానువాదం)

తా. తన నొసట వ్రాసినంత ధనము కొద్దియైనను, గొప్పయైనను, మరుస్థలము నందున్నను తప్పక పొందును. మేరువు నందైనను అంతకంటె నధికముగ బొందదు. కావున ధనవంతులను జూచి దీనత్వమును గనంబరుపకుము. కుండను బావియందు ముంచినను సముద్రమున ముంచినను దాని పరిమితమైన జలము మాత్రమే గైకొనును గదా. ఈ దృష్టాంతముగ నెచటికి బోయినను ప్రాప్తమెంతో యంతే లభించును గాని యెక్కువ కలుగదు. కలిగినంత మట్టుకు తృప్తిపొంది యుండవలెను.

Whatever wealth, vast or scant, is traced on man's brow by Disposer Brahma will he win though he dwell on a graveyard, but not any greater on the golden mountain Meru. Be patient then! Do not sully yourself before the rich with vile servility! Perceive that a jug draws its measure of water from a well or from the sea.



# KNOW YOUR ROOTS!!!!

Hi Kids!

You want to know your roots, right! Here and in the following pages we tried to give some information about our state in India, Andhra Pradesh. Some of the script is in Telugu, our mother tongue. Please ask your parents to sit with you and explain it to you. First of all, mark your ( or your parents') home town on the map below. Find out the district it is in (District=County). The district's area, population and industries are given in the following pages. Find out from your parents (or Grand Parents) about your hometown, its geography and its greatness. Send us a brief note about it. We will publish it in the next issue. TFAS is for you. We have also started TAY (Telugu Association of Youths). Your parents' membership in the Telugu Fine Arts Society makes you a part of it. You plan your activities. The more you delay, the more you drift away from knowing your roots.



"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి"

ఏదేశమేగినా ఎందుకాలిడినా ఏపీఠమెక్కినా ఎవ్వరెదురైనా
పొగడరా నీతల్లి భూమి భారతిని నిలుపరా నీజాతి నిండుగౌరవము.

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా"

Dear Parent:

This is an opportunity for you to sit with your children and explain about our Motherland. In the subsequent months we will try to give you as much information as possible. Your suggestions, contributions and help are welcome. To sustain a publication of this magnitude your help is absolutely essential. Please join the Society. Be active. Use the Society to enlarge your circle of friends. Make your children participate. Let us discuss our future; social and economical aspects of it. Let's get together and move forward. In the process KNOW THY ROOTS TOO !!!!!!!!!!!!!!

....TFAS

---

ప॥ నాదు జన్మభూమి కంటె నాకమెక్కడుండి, సురలోక మెక్కడుండి "నాదు"

చ॥ అమరేంద్రులు గంధర్వులు
అచ్చరలు వియచ్చరలు
వేడుకలో వలస వచ్చి
విహరించే హిమశృంగం॥

చ॥ కాళిదాసు కంటికొసల
పసిడికలల పూలమాల
అలకాపురి కాపురముగు
అమరభారతీ నిలయం॥

చ॥ సుందర కాశ్మీరాలు
బృందా సౌందర్యాలు
జాహ్నవి మాధుర్యాలు
స్వర్గసీమలో ఎక్కడ?॥

చ॥ జల జాబిలి పూర్ణసమా
ములపై అమృతము చిందె
అల గిరిజా కరుణామయి
హాసరాశి కైలాసం॥

---

సేకరణ: కె.వి. ఆర్

# ఆంధ్ర ప్రదేశ్

విస్తీర్ణము ———— 2,76,814 చ.కి.మీ. జన సంఖ్య ——— 5,39,49,708*

ముఖ్య పట్టణము ——— హైదరాబాద్ ముఖ్య భాష ——— తెలుగు

**వ్యవసాయము.**— ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము లోని ప్రజలలో నూటికి 67 మంది కంటె ఎక్కువ వ్యవసాయపు వృత్తి చేయుదురు. 31% వ్యవసాయపు నేల నీటి పారుదల గలదై యున్నది. ఈ రాష్ట్రము ఆహార పదార్థములకు సమృద్ధి గలది, ముఖ్యముగా ధాన్యము హెచ్చుగా పండును. తదితర ముఖ్య పంటలు పొగాకు, నూనె గింజలు, చెరకు. దేశమంతటిలో పండు ఆముదములో 50%, వర్జీనియా పొగాకులో 95% యీ రాష్ట్రమందే సాధించ గలము.

రాష్ట్రము యొక్క భూగోళ విస్తీర్ణములో 22.5% ప్రాంతము అడవులతో నిండియున్నది. అడవుల యొక్క ముఖ్యమైన ఉత్పత్తి— కలప, గెడ, సరివి మొదలైనవి.

**పరిశ్రమలు.**— ఈ రాష్ట్రము అనేక రకముల ఖనిజ సంపద గలదై యున్నది. రాష్ట్రము యొక్క ఎబెస్టోస్ డిపాజిట్స్ ముఖ్యమైనది. ఇది దేశము యొక్క 75% బేరైట్ ఉత్పత్తి చేయును. ఇతర ఖనిజములు ఈ రాష్ట్రమందు దొరుకునవి ఏవనగా:- ఇనుము, మాంగనీసు, అభ్రకము, బొగ్గు, సున్నపు రాయి మొదలయినవి.

అనేక పెద్ద పెద్ద ఇండస్ట్రీలు (పరిశ్రమలు) సర్కారు వారి ద్వారా యీ రాష్ట్రమందు స్థాపింప బడినవి. ఇవి హైదరాబాదు, విశాఖపట్నం పరిసర ప్రాంతములలో నున్నవి. స్టీల్ ప్లాంట్ విశాఖపట్నంనందు గలదు. ఇవి యంత్రముల యొక్క భాగములు, మందులు, పెద్ద విద్యుత్ యంత్రములు, ఓడలు, ఎరువులు, ఎలెక్ట్రోనిక్ సంబంధించినవి, విమానముల యొక్క భాగములు మొదలయినవి తయారు చేయును.

**నీటి పారుదల, విద్యుచ్ఛక్తి.**— ఆంధ్ర ప్రదేశ్ భారత దేశములోని నదీ రాష్ట్రమని పిలువ బడును. స్వాతంత్ర్యము పొందినప్పటి నుండి యీ రాష్ట్రములో కట్టబడిన ప్రాజెక్టులేవనగా:- నాగార్జున సాగర్ ప్రాజెక్టు, ప్రకాశం ఆనకట్ట, తుంగభద్ర దిగువ కాలువ, కర్నూలు-కడప కాలువ, కడ్డం ప్రాజెక్టు, రాంపేరు డ్రైనేజీ ప్రాజెక్టు, ఎగువ పెన్నాడ ప్రాజెక్టు. ఇవి గాకుండా అనేకమైన చిన్న చిన్న ప్రాజెక్టులు కట్టబడినవి. గోదావరి యొక్క పోచంపాడు ప్రాజెక్టు ముగింపులో నున్నది. ముఖ్యమైన ప్రాజెక్టులు— మచ్‌కుండ్, అప్పర్ సీలేరు, నిజాం సాగర్ హైడల్ పవర్ స్కీమ్, నెల్లూరు, రామగుండం మరియు కొత్తగూడెం థర్మల్ స్టేషన్ మొదలయినవి. ప్రస్తుతము రాష్ట్రమందున్న విద్యుత్ పరిమాణము 620.4 మెగా వాట్స్; ఇది నాల్గవ ప్రణాళిక అంతమునకు 958 మెగా వాట్స్ వరకు పెరుగ వచ్చును. రాష్ట్రము యొక్క బ్రిడ్జ్ పవర్ ప్రాజెక్ట్:- శ్రీశైలం హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టు. ఇది యింకను కట్టడములో నున్నది.*

* 1981 సమాచారం

Telugu Jyothi
April 1984

# OUR ANDHRA PRADESH
# మన ఆంధ్ర ప్రదేశ్

By: K.V.R.
సేకరణ: కే.వి.ఆర్.

Chief Minister: Mr. N.T.Rama Rao
ముఖ్య మంత్రి : గౌరవనీయ ఎన్.టి.రామారావుగారు

Capital: Hyderabad
ముఖ్యపట్టణం: హైదరాబాదు.

Total Population: 53,949,000**
మొత్తం జనాభా ..... 539.49 లక్షలు

| DISTRICT (Head Quarters) జిల్లా (జిల్లా కేంద్రము) | | AREA Sq.Km. విస్తీర్ణం | POP. x1000 జనాభా x1000 | IMPORTANT INDUSTRIES ముఖ్యమైన పరిశ్రమలు |
|---|---|---|---|---|
| HYDERABAD* (Hyderabad) | హైదరాబాదు (హైదరాబాదు) | 3012 | 2142 | Industries, Cigarettes, Cinema<br>పరిశ్రమలు, సిగరెట్లు, సినిమా నిర్మాణము |
| ADILABAD (Adilabad) | ఆదిలాబాదు (ఆదిలాబాదు) | 16133 | 1638 | Coal, Bricks, Teak<br>బొగ్గు, ఇటుకలు, టేకు |
| ANANTAPUR (Anantapur) | అనంతపురం (అనంతపురం) | 19125 | 2618 | Diamonds, Goldmines, White Sandstone<br>వజ్రాలు, బంగారు గనులు, ముగ్గురాయి |
| CHITTOOR (Chittoor) | చిత్తూరు (చిత్తూరు) | 15763 | 2747 | Iron Ore, Tungsten, Sandalwood<br>ఇనుపఖనిజము, టంగ్స్టను, గంధపుచెక్క |
| CUDDAPAH (Cuddapah) | కడప (కడప) | 15356 | 1929 | Limestone, White Sandstone<br>సున్నపురాయి, ముగ్గురాయి |
| EAST GODAVARI (Kakinada) | తూర్పు గోదావరి (కాకినాడ) | 10970 | 3707 | Bricks, Rice, Forest Produce<br>ఇటుక, బియ్యం, అటవీద్రవ్యములు |
| GUNTUR (Guntur) | గుంటూరు (గుంటూరు) | 11317 | 3427 | Copper, Lead, Flatstone, Rice<br>రాగి, సీసము, బండలు, బియ్యము |
| KARIMNAGAR (Karimnagar) | కరీంనగర్ (కరీంనగర్) | 11824 | 2436 | Coal, Iron, Forest Produce<br>బొగ్గు, ఇనుము, అటవీద్రవ్యములు |
| KHAMMAM (Khammam) | ఖమ్మం (ఖమ్మం) | 15872 | 1745 | Coal, Garnet, Graphite, Iron, Forests<br>బొగ్గు, గార్నెట్, గ్రాఫైట్, ఇనుము, అడవులు |
| KRISHNA (Machilipatnam) | కృష్ణ (మచిలీపట్నం) | 8734 | 3047 | Kondapalli dolls, Rice, Limestone,<br>కొండపల్లి బొమ్మలు, బియ్యం, సున్నపురాయి<br>Diamonds వజ్రములు |
| KURNOOL (Kurnool) | కర్నూలు (కర్నూలు) | 18799 | 2404 | Limestone, Iron Ore, Forest Produce<br>సున్నపురాయి, ఇనుము, అడవి |
| MAHBOOBNAGAR (Mahboobnagar) | మహబూబ్‌నగర్ (మహబూబ్‌నగర్) | 18418 | 2447 | Bangles, Limestone, Teak<br>గాజులు, సున్నపురాయి, టేకు |
| MEDAK (Sangareddi) | మెదక్ (సంగారెడ్డి) | 9685 | 1827 | Bangles, Ceramics, Teak<br>గాజులు, సెరామిక్స్, టేకు |
| NALGONDA (Nalgonda) | నల్గొండ (నల్గొండ) | 14242 | 2225 | Bricks, Limestone<br>ఇటుక, సున్నపురాయి |
| NELLORE (Nellore) | నెల్లూరు (నెల్లూరు) | 13858 | 2006 | Mica, Gypsum, Rice<br>అభ్రకము, జిప్సము, బియ్యము |
| NIZAMABAD (Nizamabad) | నిజామాబాదు (నిజామాబాదు) | 7969 | 1638 | Forest Produce, Beedi Leaves<br>అటవీద్రవ్యములు, బీడీ ఆకులు |
| PRAKASAM (Ongole) | ప్రకాశం (ఒంగోలు) | 17620 | 2457 | Rice, Flatstone<br>బియ్యం, బండరాయి |
| RANGAREDDI (Hyderabad) | రంగారెడ్డి (హైదరాబాదు) | 4695 | 1580 | Bangles, Marblestone, Saffron<br>గాజులు, పాలరాయి, కుంకుమ |
| SRIKAKULAM (Srikakulam) | శ్రీకాకుళం (శ్రీకాకుళం) | 5843 | 1902 | Manganese, Graphite, Rice<br>మాంగనీసు, గ్రాఫైట్, బియ్యము |
| VISAKHAPATNAM (Visakhapatnam) | విశాఖపట్టణం (విశాఖపట్నం) | 10927 | 2522 | Shipping, Calcium Phosphate, Graphite<br>షిప్పింగ్, కాల్షియం ఫాస్ఫేటు, గ్రాఫైటు |
| VIZIANAGARAM (Vizianagaram) | విజయనగరం (విజయనగరం) | 6537 | 1810 | Manganese, Forest Produce<br>మాంగనీసు, అటవీద్రవ్యములు |
| WARANGAL (Warangal) | వరంగల్లు (వరంగల్) | 12875 | 2301 | Iron Ore, Colored Stones, Coal, Teak<br>ఇనుపఖనిజము, విలువగల రాళ్ళు, బొగ్గు, టేకు |
| WEST GODAVARI (Eluru) | పశ్చిమగోదావరి (ఏలూరు) | 7744 | 2857 | Ceramics, Bauxite, Rice, Forest Prod.<br>సెరామిక్స్, బాక్సైట్, బియ్యం, అటవీద్రవ్యములు |

*After Separation of former Hyderabad Dt. into Rangareddy Dt. and Hyderabad Capital Areas. ** (1981 Census)

## Know Your Roots

# దేశంలో మనది ప్రథమ స్థానం

ప్రథమ స్థానం :

* భారతదేశంలో మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రం.
* తొలి భారతీయ కృత్రిమ ఉపగ్రహం రోహిణిని రోదసిలోకి పంపింది తెలుగుగడ్డలోని శ్రీహరికోటనుంచే.
* విజ్ఞానశాస్త్ర, సాహిత్య, బాలల అకాడెమీలను స్థాపించిన తొలి రాష్ట్రం.
* ప్రభుత్వ రంగంలో బొగ్గుగనులను స్థాపించిన తొలి రాష్ట్రం.
* ఆసియాలోకల్లా పెద్దదైన పంచదార ఫ్యాక్టరీ (వుయ్యూరులో) గల తొలి రాష్ట్రం.
* కంప్యూటర్లను (ఇ.సి.ఐ.ఎల్.లో) తయారుచేసిన తొలి రాష్ట్రం.
* దేశంలోని తొలి నౌకా నిర్మాణ సంస్థ (విశాఖపట్టణంలో హిందూస్తాన్ షిప్‌యార్డ్) వెలసిన రాష్ట్రం.
* విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి (నాగార్జునసాగర్‌లో) రివర్సిబుల్ పంపింగ్ పథకాన్ని ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం.
* ప్రాంతీయ భాషను (ఉరుదూను) విశ్వవిద్యాలయ స్థాయిలో (ఉస్మానియా విశ్వవిద్యాలయంలో) బోధన భాషగా స్వీకరించిన తొలి రాష్ట్రం.
* మూడు అంతస్తుల పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం.
* స్థానిక సంస్థల ఎన్నికలలో 18 ఏళ్ళవారికి వోటింగ్ హక్కు ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం.
* పంచాయతీరాజ్‌లోను, సహకార సంస్థలలోను హరిజన గిరిజనులకు ఎన్నిక స్థానాలు రిజర్వు చేసిన తొలి రాష్ట్రం.
* 1955 నాటి పౌర హక్కుల రక్షణ చట్టం కింద నేరాల విచారణకై సంచార న్యాయ స్థానాలను స్థాపించిన తొలి రాష్ట్రం.
* హరిజనుణ్ణి (క్రిరిశేషుడు శ్రీ డి. సంజీవయ్యను) ముఖ్యమంత్రిగా చేసిన తొలిరాష్ట్రం.
* వికలాంగుల సహాయం కోసం కార్పోరేషన్‌ను స్థాపించిన తొలి రాష్ట్రం.
* తెలుగుదేశం పార్టీని అధికారానికి ఎన్నుకొని రాజకీయ చరిత్రను సృష్టించిన తొలి రాష్ట్రం.

అగ్ర స్థానం :

* ముగ్గురాళ్ళను (బెరైటీస్), నాణ్యమైన రాతినారను ఉత్పత్తి చేయడంలో అగ్రస్థానం గల రాష్ట్రం.
* ప్రపంచంలోకెల్లా పెద్దదైన బొగ్గు ఆధారమైన ఎరువుల ఫ్యాక్టరీ (రామగుండంలో) వున్న రాష్ట్రం.
* ఆసియాలోకెల్లా పొడవైన కన్వేయర్‌బెల్టు గలదీ, రోటర్‌డాం-టోక్యోల మధ్యగల ఔటర్ హార్బర్లలో లోతైనదీ అయిన ఓడరేవు (విశాఖపట్నం)వున్న రాష్ట్రం.
* ఆసియాలోకెల్లా పొడవైన రోడ్డు - రైలు వంతెన (రాజమండ్రిలో) వున్న రాష్ట్రం.
* దక్షిణ భారతంలోకెల్లా పొడవైన రోడ్డు వంతెన (సిద్దాంతంలో) వున్న రాష్ట్రం.
* ప్రపంచంలోకెల్లా ఎత్తయిన రాతి ఆనకట్ట (నాగార్జునసాగర్) వున్న రాష్ట్రం.
* సంపన్నతమమైన దేవాలయం (తిరుపతి వేంకటేశ్వరస్వామి ఆలయం) వున్న రాష్ట్రం.
* దేశంలోకెల్లా ఎక్కువ సినిమా థియేటర్లు 1961 (మొత్తం థియేటర్లు 11,239 లో) వున్న రాష్ట్రం.
* దేశంలోకెల్లా గ్రామీణ విద్యుదీకరణ సహకార సంస్థలు హెచ్చుగా (9) ఉన్న రాష్ట్రం
* నిమ్మకాయల ఉత్పత్తిలో (దేశం ఉత్పత్తిలో 75 శాతం) అగ్రస్థానంలోవున్న రాష్ట్రం.
* చేనేత వస్త్రాల వుత్పత్తిలో (దేశం వుత్పత్తిలో దాదాపు 16 వ శాతం) అగ్రస్థానం గల రాష్ట్రం.
* కాగితం, కాగితం అట్టల ఉత్పత్తిలో (దేశంలోని ఉత్పత్తిలో 18 శాతం) అగ్రస్థానంగల రాష్ట్రం.
* తపాలాఫీసులు (16,320), ఎల్.డి.పి.టి.లు (5395), టెలిఫోన్ ఎక్స్చేంజీలు (1428), వికలాంగులు నిర్వహించే టెలిఫోన్ బూతులు (117) అత్యధిక సంఖ్యలో వున్న రాష్ట్రం.
* దేశంలోకెల్లా ఎక్కువ వర్జీనియా పొగాకు (1981-82 లో 1.25 ల.ట.) పండించే రాష్ట్రం.
* దేశంలోకెల్లా భారీ సున్నపురాయి నిక్షేపాలున్న రాష్ట్రం.

[తరువాయి 15వ పేజీలో

For your dining pleasure
Visit

INDIA RESTAURANT
VEENA
(212) 672-0100
VEGETARIAN & NON-VEGETARIAN CUISINE
VEENA THALI ...ONLY $4.95
75-14 BROADWAY, ELMHURST
QUEENS, NEW YORK 11373

closed on mondays

(212) 672-0100

02845 0185

WITH THE BEST COMPLIMENTS FROM:

VENKATA S. GORTI

ATTORNEY AT LAW

349 East 149th Street
Suite 710
BRONX, NY 10451.

(212) 292-4403

01845 1284

విశిష్టత :

* ప్రపంచంలో పెద్దదైన మెత్త (స్పాంజి) ఇనుము కర్మాగారం (ఖమ్మం జిల్లా పాల్వంచలో) వున్న రాష్ట్రం.
* రుణాలు ఇవ్వడంలోను. బకాయీల వసూళ్ళలోను, రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్‌కు అగ్రస్థానం.
* రాష్ట్ర సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకు 1975-76 నుంచి దేశంలోనే అగ్రస్థానంలో వుంది.
* నాగార్జున, శ్రీవిశాఖ గ్రామీణ బ్యాంకులు దేశంలోని గ్రామీణ బ్యాంకులలో వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలలో వున్నాయి.
* 17 భూగర్భశాస్త్రంతో సంబంధంగల సంస్థలున్న నగరం భారతదేశంలో హైదరాబాద్ ఒక్కటే.
* లోహ పరిశ్రమకు అంకితమైన పెక్కు సంస్థలు గల నగరం. ప్రపంచంలో హైదరాబాద్ ఒక్కటే.
* మెట్ట పంటల ప్రపంచ పరిశోధన కేంద్రం ఐ.సి.ఆర్.ఐ.ఎస్.ఎ.టి. (ఇక్రిసాట్) హైదరాబాద్ శివారులోని పటంచెరులో స్థాపితం.
* దేశంలో చాల ఎత్తున, 46 సొరంగాలతోను, 87 పెద్ద. 1236 చిన్న వంతెనలతోను వున్న రైలు మార్గం (డి.బి.కె. రైలు మార్గం) ఉండే రాష్ట్రం మనదే.
* దేశంలో తొలిసారిగా మెత్త (స్పాంజి) ఇనుమునువాడి అతి స్వచ్ఛమైన ఇనుమును తయారుచేసినది నగరంలోని మిశ్రధాతునిగమ్ సంస్థే.
* దేశంలోకెల్లా అత్యధికంగా వరి పండించిన జిల్లా (పశ్చిమ గోదావరి) మన రాష్ట్రంలోదే.
* విశాఖపట్నంలోని ఇందిరాగాంధీ జూ (250 హె. విస్తీర్ణం) దేశంలోని జంతు ప్రదర్శన శాలల్లో పెద్దది.
* హైదరాబాద్ శివారులోని దుండిగల్లులో స్థాపించిన ఎయిర్‌ఫోర్స్ అకాడెమీ ఆగ్నేయాసియాలోనే విశిష్ట ఏకైక సంస్థ.
* దేశంలో ఏకైక రైల్వే డిగ్రీ కాలేజి (సికింద్రాబాద్ రైల్వే కాలేజి) వున్న రాష్ట్రం)
* ఏకైక రైల్వే సిగ్నల్ టెలికమ్యూనికేషన్స్ శిక్షణ సంస్థ (ఇరిసెట్, సికింద్రాబాద్. వున్న రాష్ట్రం.

"ఆంధ్రప్రదేశ్ వార్షిక దర్శిని" నుండి —

---

The state of Andhra was formed on 10/1/53. On 11/1/56, under the reorganization of states based on language, the state of Andhra and the Telugu-speaking majority areas of the former Hyderabad state were combined into the State of Andhra Pradesh with Hyderabad as its Capital. The Chief Ministers of respective states since '53 are given below:

Hyderabad:

Dr. Boorgula Ramakrishna Rao
డా. బూర్గుల రామకృష్ణ రావు

Andhra:

Mr. Tanguturi Prakasam — శ్రీ టంగుటూరి ప్రకాశం
Mr. Bezwada Gopala Reddy — శ్రీ బెజవాడ గోపాలరెడ్డి

Andhra Pradesh:

Mr. Neelam Sanjeeva Reddy — శ్రీ నీలం సంజీవరెడ్డి
Mr. Damodaram Sanjiviah — శ్రీ దామోదరం సంజీవయ్య
Mr. Neelam Sanjeeva Reddy — శ్రీ నీలం సంజీవరెడ్డి
Mr. Kasu Brahmananda Reddy — శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి
Mr. P.V. Narasimha Rao — శ్రీ పి.వి.నరసింహారావు
Mr. Jalagam Vengal Rao — శ్రీ జలగం వెంగళరావు
Dr. Marri Chenna Reddy — డా. మర్రి చెన్నారెడ్డి
Mr. Tanguturi Anjaiah — శ్రీ టంగుటూరి అంజయ్య
Mr. Bhavanam Venkatram — శ్రీ భవనం వెంకట్రామ్
Mr. K. Vijayabhaskara Reddy — శ్రీ కె. విజయభాస్కరరెడ్డి
Mr. N.T. Rama Rao — శ్రీ ఎన్.టి. రామారావు



**Hon'ble N.T. RAMA RAO**
Chief Minister of Andhra Pradesh
గౌరవనీయ యన్.టి. రామారావు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు

Youth Forum

## TELUGU JYOTHI'S 20 QUESTIONS

**In this forum, every month Telugu Jyothi wishes to publish 20 interesting questions, some tricky, some easy, some infuriating.**
**Of course, all are welcome to contribute to these forums. Editor.**

1. Is the rainbow ever seen as a complete circle?
2. A man had a clock that struck the hours, and also struck once to mark the half hours. He came home one night late. As he opened the door, he heard the clock strike once. Half an hour later, it struck once. Again, a half an hour after that, it struck once. Again, he heard the clock strike once at half an hour interval, once more.
What time did he enter his house?
3. Suresh gave $15 to the clerk in the hotel towards his laundry service. The clerk checked the account and found that Mr. Suresh paid extra. The clerk sent five one dollar notes thru the bellboy to Mr. Suresh. The bellboy was dishonest - he gave only three dollars to Mr. Suresh and kept two dollars for himself. Now, Suresh has paid $12, and the bellboy has $2 in his pocket. Where is the missing dollar?
4. Can a bird fly backward?
5. Why are they called "High seas"?
6. How far can a horse run into a forest?
7. Find the number that logically completes the series :2,3,5,9,17.....
8. Why do animals' eyes shine in the dark?
9. Can horses sleep standing up?
10. In what year was christ born?
11. Was Charles Lindberg the first person to cross the Atlantic Ocean by air? Or the second, or fourth or fourteenth?
12. We humans have blood supplying all parts of the body. Yet there are 5 tissues or parts which do not have any blood supply and yet they survive and grow. Can you name them?
13. Which was the worst winter of the 20th century for USA?
14. Which planet is closest to Earth?
15. Do crocodiles weep crocodile tears?
16. What do the letters S.O.S. stand for?
17. There were ten people in a room. Each person shook hands with each of the others only once. How many handshakes were there in total?
18. In a certain Indian village, there were 400 women, 5% of them had only one earring; amongst the rest of 95%, half of them had 2 earrings, while the other half had none. Altogether how many earrings are there?
19. Who is the longest-serving Foreign Secretary of any Nation?
20. Can you name the "seven wonders of the old world"?

ANSWERS ON P. 23.

## INTERESTING INVENTIONS

Cross-word puzzles first appeared on December 21st, 1913 in the Sunday Fun section of a New York paper (now defunct) called New York World. It was conceived by one Arthur Wynne and thus set up the multi-dollar business of publishing crossword puzzles, the most interesting, facinating and challenging pastime for everyone. He never sought or received any profit from this "discovery."

*Please send us your contributions to the above columns.*

## శిశిరంలో వసంతం

అతని పేరు సత్యమూర్తి. అతనూ నేనూ కలుసుకోవడం, విడిపోవడం జరిగి తొమ్మిది సంవత్సరాలయింది కాని ఇన్ని సంవత్సరాల కాలమూ, అతన్ని నా మనస్సునుంచి వేరు చేయలేకపోయింది ఆరోజుల్లో అప్పుడే కొండదిగి గమ్యంలేక, దారులు తెలియక బాధ్యతారహితంగా గంతులు వేస్తూ సాగే సెలయేరు నా వయస్సు. సెలయేరు లన్నిటినీ తనలో చేర్చుకుని మైదానంలో నిదానంగా, గంభీరంగా ప్రవహించే మహానది అతని వయస్సు. మా ఇద్దరి కలయిక కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో సంభవించింది.

అవి పరీక్ష రోజులు. పగలల్లా చదివి, సాయంత్రము విశ్రాంతి కోసం లైబ్రరీవేపు బయలుదేరాను. వసంతాగమనాన్ని సూచిస్తూ కోయిలలు మధురంగా కూస్తున్నాయి. లైబ్రరీవైపు దారికి రెండు వైపులా మామిడిచెట్లు. మామిడిపువ్వుల సువాసన మత్తుగా నా నాసికని సోకుతోంది. చెట్లనిండా లేత మామిడికాయలు గాలికి ఊయల లూగుతున్నాయి. అప్పటికి కొద్దిగా చీకటి పడింది. నా కెదురుగా ఒకాయన పుస్తకమొకటి చంకలో పెట్టుకొని మైదానం నుంచి వస్తున్నాడు. నన్ను చూసి చిన్నగా నవ్వి "చీకటి పడింది, అక్షరాలు సరి కనిపించక హాస్టలుకి పోతున్నాను" అన్నాడు తెలుగులో.

"ఒక అరగంటపోతే నేనూ వచ్చేస్తాను. రండి కాస్సేపు ఆలా తిరుగుదాం" అన్నాను.

తోవలో "మీరు ప్రయివేటుగా కూర్చుంటున్నారా పరీక్షకి ?" అన్నాను.

"అవునండీ. చాలా సంవత్సరాల క్రితం ఈ పరీక్షల్లో కూర్చొని తప్పేను. ఒక్క ఇన్నాళ్ళకి పూర్తి చెయ్యాలని బుద్ధిపుట్టి ఈ ముసలి కాలంలో మీతో పోటీ పడటానికి వచ్చేను" అన్నాడు నవ్వుతూ. అతను చాలా హాయిగా హృదయంలోంచి నవ్వుతాడు, నన్ను అయస్కాంతంలా ఆకర్షించిందా నవ్వు.

"అదేమిటండోయ్! అప్పుడే ముసలివాణ్ణయేనంటున్నారు ? భలే వారే!" అన్నాను.

"మీ వయస్సుతో పోలిస్తే ముసలివాణ్ణే. నా కిప్పుడు నలభయి ఏళ్లున్నాయి. కొందరు ఎంత వయసు వచ్చినా ఇంకా లేతగానే కనుపిస్తారు. నాకా అదృష్టం లేదు. నన్ను ఎవరయినా చూడగానే ఖచ్చితంగా ఇతనికి నలభయి ఏళ్ళు ఉంటాయి. అని అంచనా కట్టేస్తారు అవునా మరి ?" అన్నాడు.

"కావచ్చు, కాని నలభయి ఏళ్ళకే ..." నసిగేను.

"మీ రన్నది బోధపడింది. నలభయి సంవత్సరాలకి జీవితం ప్రారంభించిన వాళ్ళున్నారు. నాలాటి వాళ్ళు జీవితంలోని అన్ని పాఠాలని నేర్చేసుకుని తల పూర్తిగా నెరిసిన వాళ్ళూ ఉన్నారు .... క్షమించండి. నా మాటలలో [illegible] ఏదో లాగుతున్నాను. నా వయస్సు మీ కొచ్చేసరికి ఇంకా ఇరవై సంవత్సరాలుంటుంది. అప్పటి వి ఇప్పుడెందుకు, ప్రస్తుతం చూద్దాం" అన్నాడతను.

"మీరు తెలుగుదేశం నుంచి వస్తున్నారు." అన్నాను.

"అవునండి. అక్కడొక ప్రయివేటు రోడ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో పనిచేస్తున్నాను. నా పేరు సత్యమూర్తి"

నేను కూడా నా పరిచయం చెప్పుకున్నాను.

"నేను తెలుగువాణ్ణని మీకెలా తెలుసు?" అన్నాను

( 18వ పేజీ చూడండి

— వై. రఘునాధరావు

న్యూయార్క్ వాస్తవ్యులు. కథకులు, పెక్కు నాటిక పరిషత్తులలో పాల్గొని బహుమతులు గ్రహించారు. వారి కథాసంకలనం "ఊరు నిద్రపోయింది" నుండి పునర్ముద్రణ. — కృతజ్ఞతలతో . . . . తె.క.స


**SAVE TAXES**

CONSULT

**DAMA VENKAIAH**

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

**(212) 762-7173**

0184S1284

HOME VIEWING HAPPINESS FROM

**HVI**

**Home Video (India) Pvt. Ltd.**

FOR BEST QUALITY ORIGINAL

VIDEO CASSETTES

OF HINDI & REGIONAL FILMS

Sole Distributors for
North America:
N. SETHIA (N.Y.), INC.
310 Madison Av. Suite 704
New York, NY 10017.
(212) 557-1114/1115

01845I284

"మీరు ఆంధ్రా మెస్‌లో భోజనం చేస్తుంటే చూసేను" అన్నాడు. ఆ రాత్రి నాతోనే భోజనం చెయ్యమన్నాను.

అలా ప్రారంభమైన మా పరిచయం పరీక్షలు పూర్తయ్యేసరికి గాఢంగా అల్లుకుంది. పరీక్షలయిపోయిన మర్నాడు ఆయన ప్రయాణం. అలహాబాదు పోయే బస్సులో ఆయనకు వీడ్కోలు ఇచ్చేను. "మళ్ళీ ఎప్పుడు దర్శనం?" అన్నాను.

"మీ రెప్పుడు తలుచుకుంటే అప్పుడే. అలహాబాదుకీ కాశీకి ఎంత దూరమని? ఇక్కడ మీరు చూపిన ఆదరణకి చాలా థాంక్స్" అన్నాడతను.

"థాంక్స్ చెప్పుకోవాల్సింది నేను. మీరు పొగ త్రాగకపోతే, ఈ పదిరోజులూ మీ దగ్గర పుస్తకాల్లో లేని విషయాలు చాలా నేర్చుకున్నాను" అన్నాను.

"అలహాబాదు రండి, మీ చదువు పూర్తి చేసేస్తాను" అన్నాడు నవ్వుతూ.

వేసవి సెలవుల్లో నేను దక్షిణదేశ యాత్ర పెట్టుకున్నాను. తీర్థ యాత్రల్నీ, పాత పరిచయాల్నీ కలుపుకుంటూ చేసిన ప్రయాణాల్లో విశేషాల్నీ ఆయనకు రాస్తుండేవాణ్ణి. శలవులు పూర్తయ్యాయి. మళ్ళీ విశ్వ విద్యాలయంలో నా ఆఖరు సంవత్సరం చదువుకోసం కాశీకి చేరుకున్నాను. నేను హాస్టలులో దిగిన మర్నాడు ఆయనకి మరో ఉత్తరం రాసేను. నాలుగోనాడు జవాబు వచ్చింది.

"...మీ దక్షిణ దేశయాత్ర ఉత్తరాలు చదువుతూంటే నాకు ఏనుగు నలుగురు గుడ్డివాళ్ళ కథ జ్ఞాపకం వచ్చింది. "బెజవాడలో హోటల్ వసతి సరిగా కుదరలేదు. బ్లూ మౌంటెన్ ఎక్స్‌ప్రెస్‌లో రిజర్వేషను దొరకలేదు. బెంగుళూరు నుంచి మైసూరుకు రాను పోను నూటపది రూపాయలు టాక్సీవాడు తీసుకున్నాడు. తిరుమలలో దేవుడి దర్శనం చేస్తూంటే నా జేబులోని పర్సు ఎవరో కొట్టేసారు. నా అదృష్టం బాగుండి అందులో అయిదు రూపాయలే ఉన్నాయి కాబట్టి బ్రతికిపోయేను" అంటూ రాసేరు. అదే బహుశః ఏ సౌందర్యోపాసకుడే అవుతే బెజవాడలో సంధ్యా సమయాన కృష్ణానదీ తీరాన్ని వర్ణించేవాడేమో! హంపీ శిథిలాలని చూస్తుంటే గతించిన ఆంధ్రచరిత్ర జ్ఞప్తికి వచ్చి కళ్ళు చెమర్చేయి అనీ, మైసూరులో బృందావన్ గార్డెన్స్ దేవలోకంలోంచి దిగి వచ్చిన నందన వనంలా ఉందనీ రాసేవాడేమో! తిరుమలకొండ మీద నుంచి కనిపించే చంద్రగిరివైపు లోయలోని ప్రకృతి సౌందర్యాన్ని పొగిడేవాడేమో!

"ఇప్పుడు మీరు నన్ను అడగబోయే ప్రశ్న నాకు తెలుసు. 'అయితే సత్యమూర్తిగారూ! మీరయితే ఏం చేసేవారూ?' అని అంతేకదూ? చిన్నతనం నుంచి నాకు జీవితంలోని తమాషాని చూడటం అంటె భలే సరదాగా ఉండేది. ఎవడయినా కల్లు తాగేంటే వాడెలా మాట్లాడతాడో, ఎలా తూలుతాడో చూసేవాణ్ణి. ఎక్కడయినా పెళ్ళి జరుగుతుంటే పెళ్ళి పందిరిలో కూర్చున్న వాళ్ళ మాటలన్నీ వింటుండేవాణ్ణి. ఒకసారి ఎవరో ఖూనీ చేస్తే వాడెలా వుంటాడో చూద్దామని మా ఇంటికి రెండు మైళ్ళ దూరంలో ఉన్న పోలీసుఠాణాకి పరుగెత్తేను. మా వూరికి సర్కసు వచ్చింది. అందులో బఫూను వేషం వేస్తున్న ఒకాయనతో స్నేహం చేసేసు. సర్కస్ మా ఊళ్లో వున్నన్నాళ్లూ ఆ సర్కస్ వాళ్ళ డేరాలలోనే అస్తమానం వుండేవాణ్ణి. నాది అదోక తృష్ణ. మీరు దక్షిణ దేశమంతా తిరుగుతున్నారని విని అసూయపడ్డాను. ఆ అవకాశం నాకు దొరికితే ఎంత బాగుణ్ణని. బహుశః మిమ్మల్ని విసిగిస్తున్నానేమో! ఇక ఆపేస్తాను. ఈ ప్రవాసంలో మధ్య మధ్య తెలుగులో వుత్తరాలు వస్తూంటే అదో వుత్సాహంగా వుంటుంది.

మీ మిత్రుడు...."

ఆ లేఖ చదివిన తర్వాత నా వుత్తరాల ధోరణి మార్చేను, ఆయన చాలా వుత్సాహంగా జవాబులు రాసేవాడు. దసరా పండుగ తర్వాత నా జవాబులు కొంచెం ఆలస్యంగా రాసేవాణ్ణి. సంక్రాంతి తర్వాత తీరుబడి లేక అతనికి ఒక వుత్తరం కూడా రాయలేదు. యూనివర్శిటీ పరీక్షలు అయిపోయిన మర్నాడు ప్రయాణానికి సిద్ధమవుతూంటే అతని దగ్గరనుంచి ఒక లేఖ వచ్చింది.

"....మీరు పేపర్లన్నీ చాలా బాగా రాసి వుంటారని ఆశిస్తాను. మీరు ఈ వేసవి శలవుల్లో తప్పక అలహాబాద్ రావాలి. మీతో నాకు చాలా పనుంది. ఆ అవసర మేమిటో మీరీ ఊరు వచ్చాక చెబుతాను. మీ రాక కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తూ.... మీ మిత్రుడు" మరింకేమీ లేదు. ఏ బండిలో వస్తున్నానో అతనికి ముందుగా ఉత్తరం రాసి అలహాబాదు ప్రయాణమయ్యేను.

GREETINGS
FOR
THE TELUGU FINE ARTS SOCIETY
from

G O M A C H A N D R A

TRAVEL AGENT

Please contact me for all your domestic and international travel needs for excellent, courteous and efficient services at BARGAIN PRICES.

Telephone:

(212) 725-2496    11 A.M. - 5 P.M.

(212) 478-9208    7 A.M. - 9 A.M.

0184S1284

ప్లాటుఫారంమీద రైలు ఆగగానే నాకు మొట్టమొదట కనిపించింది అతని ముఖం. చిరునవ్వుతో చెయ్యి వూపేడు. అతని పక్కనే ఒకామె నిల్చుని ఉంది. కోలముఖం, నవ్వుతున్న విశాలనేత్రాలు, నిశిదివంటి కను పాపలు-నా జీవితంలో అంతటి, అందమైన స్త్రీని నే నిదివరకు చూడలేదు. సిగ్గు విడిచి ఆమె వైపు అలా చూస్తూ నిల్చుండి పోయేను.

"ప్లాటుఫారం మీదకి దిగండి. సామాను దింపిస్తాను" అని వినిపించిందామె గొంతుక. నే నా ఉన్మత్తతలోంచి తేరుకుని కిందకి దిగేను. "ఈమె నా మరదలు. పేరు సీత" అని ఆమెను పరిచయం చేసేడు సత్యమూర్తి.

"నమస్కారం" అన్నాను,

"నమస్కారం" ఆ గొంతుక నా మనస్సులో ఒక మోహనరాగాన్ని మేలుకొలిపింది.

టాక్సీలో ఆయన ఇంటికి వెళ్ళేం. నా సామాను ఒక గదిలో పెట్టించేరు. పక్క గదికీ ఈ గదికీ మధ్య ఒక తెర ఉంది. ఆ తెరవైపు చూస్తూ "ఇదుగో....మా స్నేహితుణ్ణి తీసుకొచ్చాను" అన్నాడు.

"నీళ్ళు వేడి చేయించేను. స్నానం చేయమనండి" అని ఒక స్త్రీకంఠం వినిపించింది, లోపలి నుంచి. నేను స్నానం చేసేక ఆయనా, నేనూ భోజనానికి కూర్చున్నాం. సీత మా ఇద్దరికీ వడ్డించింది. వడ్డించినప్పుడల్లా ఆమె చేతుల్ని చూసేవాణ్ణి. భోజనానంతరం "వంట ఎలాగుంది?" అని అడిగేడు.

"అమృతం లాగుంది." అన్నాను సీత వైపుచూస్తూ. ఆమె నవ్వింది. "భేష్! తెలుగువంట అమృతంలాగుంది అన్నవాణ్ణి ఇన్నాళ్ళకి చూసేను. నా హిందూస్తానీ స్నేహితుల్ని ఎవర్నడిగినా హాలహలంలాగుంది అంటారు. సీతా! నీ వంటని మెచ్చుకున్నవాడు ఇన్నాళ్ళకి ఒకతను కనిపించేడు" అన్నాడు. టేబిలు మీద రెండు మామిడి పళ్ళరసంగ్లాసులున్నాయి. ఇద్దరం చెరోగ్లాసూ ఎత్తి ఖాళీ చేసేం.

"అమృతం!" అన్నాడతను. "పో బావా!" అని ఆమె లోపలకి పారిపోయింది. ఇద్దరం గ్లాసులు ఖాళీ చేసేం.

"ఎలాగుంది?" అన్నాడు.

"చాలా తియ్యగా ఉంది" అన్నాను.

"అయితే పెళ్ళి చేసుకుంటావా ?"

నాకు పొలమారింది. తలమీద చేతితో గట్టిగా రెండుసార్లు కొట్టుకున్నాను. పెళ్ళికూతురులా తలవంచుకున్నాను.

"ఇదే మీ కుర్రాళ్ళతో వచ్చిన చిక్కు. ఏ షాక్ వచ్చినా తట్టుకోలేరు. సరే నా ప్రశ్న మరిచిపోకో. ఏకవచన ప్రయోగం ఎలాగూ చేసేను కాబట్టి అలాగే ఇక మీదట నిన్ను పిలుస్తాను. సాయంత్రం మళ్ళీ మాట్లాడుకుందాం" అని వెళ్ళిపోయేను.

పడుకున్నాను గాని నిద్రపట్టలేదు. ఆ రోజేమిటి? తర్వాత వారం రోజులూ నాకు సరిగ్గా నిద్రపట్టలేదు. ఎనిమిదో రోజు సాయంత్రం ఇద్దరం ఒక పార్కులో కూర్చున్నాం.

"నువ్వెందుకూ పనికిరావు" అన్నాడు.

"ఏం ?" అన్నాను.

"నిన్ను పెళ్ళి చేసుకుంటుందో లేదో సీతని అడిగావా ?"

"లేదు."

"మరేం చేస్తున్నావు ఈ వారం రోజులూ? అన్నాను కదూ ఈకాలం కుర్రాళ్ళు ఎందుకూ పనికిరారని! ఇదే నేనైతేనా...."

"నాకు ధైర్యం చాలడం లేదండి" అన్నాను.

అతనో నిట్టూర్పు విడిచేడు. "సరే అయితే రేపు ఎగ్జిబిషనుకి వెళదాం. అక్కడకి మీ ఇద్దర్నీ వదిలేసి నేను ఇంటికి పోతాను. ఏవేవో ప్రేమ కబుర్లు చెప్పు. అప్పుడప్పుడు చేతులు కలుపు. ఆమె ఎంత అందంగా ఉందో పొగుడు. ఆమెకో చీర కొనిపెట్టు. తర్వాత సంగతి చూద్దాం" అన్నాడు.

మర్నాడు సాయంత్రం తన గది వైపు చూస్తూ "ఇదిగో .... మేము ఎగ్జిబిషన్‌కి వెళుతున్నాం. వచ్చేసరికి కాస్త ఆలస్యం అవుతుంది" అన్నాడతను. గదిలోంచి "సీతా! ఆ నెక్లెస్ ఒక్కటే పెట్టుకో జాగ్రత్త. ఈ ఎగ్జిబిషనులో రద్దీ ఎక్కువగా వుంటుంది" అని లోపలనుంచి అతని భార్య గొంతు వినిపించింది.

"అలాగే అక్కయ్యా" అంది సీత.

"మీరోమాటు లోపలకి రండి" అందామె. సత్యమూర్తి గదిలోకి వెళ్ళేడు. వారం రోజులయింది. నేనింత వరకు ఆమెను చూడలేదు. ఇటువంటి మరదల్ని నేను పెళ్ళిచేసుకోవాలి భార్యని మాత్రం నేను చూడకూడదు. ఏం ఆదర్శం! అనుకున్నాను. సత్యమూర్తి గది బయటకు రాగానే-

"ఆమె రారా?" అన్నాను అమాయకంగా ముఖం పెట్టి. అతను కొంచెం తత్తరపాటు చెందేడు.

"ఎవరు? ఓహో! మా ఆవిడా? ఆమెకు వంట్లో బాగులేదు. పదండి పదండి" అన్నాడు హడావుడిగా ముందుకు నడుస్తూ. ఎగ్జిబిషనులో జన సమ్మర్దం ఎక్కువగానే ఉంది. ఒకఅరగంట అటూ ఇటూ తిరిగేమో లేదో సత్యమూర్తి మరి కనిపించలేదు.

"బావేడి?" అంది సీత.

"ఏమో !" అన్నాను నేను. "సత్యమూర్తిగారూ !" అని గట్టిగా రెండుసార్లు కేకవేసేను. అటూ ఇటూ వెదికేం. ఆయన కనిపించలేదు. "మీ బావ లేకపోతేనేం? నేనున్నానుగా! మనిద్దరం హాయిగా తిరుగుదాం పద" అని అందామని నోరు విప్పి. "పోనీ ! ఇంటికి పోదామా ?" అన్నాను నీరసంగా.

"ఎందుకూ? మీ సరదా అంతా చెడిపోతుంది. మనిద్దరం తిరుగుదాం పదండి" అన్నది సీత.

ఈ మారు ఆమె నాకు బాగా చేరువగా నడవడం ప్రారంభించింది. అప్పుడప్పుడు ఆ దొమ్మిలో మా ఇద్దరి భుజాలూ తగులుతుండేవి. అటువంటి సమయాల్లో అనుకునేవాణ్ణి "ఈ ఒక్కక్షణం నాకీ చొక్కా, ఆమెకా రవికా లేకపోతే ఎంత బాగుణ్ణు!" అని. అలా తిరిగి తిరిగి బట్టల దుకాణంలో దూరాం.

"నాకో నెక్‌టై కొనిపెట్టండి" అందామె.

"మీకు నెక్‌టై ఎందుకు?" అన్నాను నవ్వుతూ.

"ఒకడానికి ప్రెజంటు చెయ్యాలి."

"అయితే ఒక షరతు. మీకు నేనో నెక్‌టై ఎంచి పెడతాను. నాకు మీరో చీర ఎంచాలి" అన్నాను.

"ఓ. అలాగే" అంది.

నేనెంత వద్దంటున్నా వినక నెక్‌టై ధర ఆమె ఇచ్చింది. చీర ఖరీదు నే చ్చాను. రాత్రి కొమ్మిదిగంటలవుతోంది.

"ఇక ఇంటికి పోదామా?" అంది.

"పదండి" అన్నాను.

"దొమ్మి మరీ ఎక్కువగా వుంది. నా చేయి పట్టుకోండి. లేకపోతే మనం కూడా విడిపోతావేమో!" అంది సీత. "తెలుగు భాషలోని తియ్యదనం అంటే ఇది !" అనుకున్నాను నేను. ఆమె చేతిని నా చేతితో గట్టిగా పట్టుకున్నాను. ఎగ్జిబిషను ముఖద్వారం ఎప్పుడు దాటేమో కూడా నాకు స్పృహ లేదు. "ఇక నాచేయి వదలండి" అందామె నవ్వుతూ.

"ఉహూ!" అన్నాను.

"ఏం ?"

"వదుల్తే ఈ ఇంద్రజాలం మాయమవుతుంది. ఇప్పుడే అమర లోకంలోనో విహరిస్తున్న నన్ను మళ్ళీ ఈ భూలోకంలో పడేయకండి."

"ఓహో! మీరు కవిత్వంలో పడ్డారే!" అంది నవ్వుతూ, నా చేతిని సున్నితంగా విడిపించుకుంది.

"మీరు ఆ రెండో లోకంలో ఉన్నప్పుడు మీ చేతి చెమట అంతా నా చేతి కెక్కించేరు చూడండి" అంది చెయ్యి చూపిస్తూ.

"వెరీ సారీ! ఉండండి" అని నా చేతి రుమాలు తీసి ఆమె చెయ్యి తుడిచాను.

"థాంక్స్" అని కిలకిల నవ్వింది.

"అలా నవ్వకండి" అన్నాను.

"ఏం ?"

"ఆ నవ్వు నా గుండెని కోస్తోంది "

"మీ గుండెని కాదు, మీ కడుపుని. మీకు ఆకలేస్తోంది. పదండి ఇంటికి పోదాం రండి" అంది ముందుకు నడుస్తూ.

ఇంట్లో సత్యమూర్తి కనిపించేడు. "ఎక్కడకి పోయేరు మీరిద్దరూ? పిలిచి పిలిచి నా గొంతుక అర్చుకుపోయింది. అవునూ! ఇద్దరూ చెట్టాపట్టా వేసుకు తిరుగుతుండే మీ మధ్య ఈ మౌనమెందుకూ?" అన్నాడు అలిగినట్టు మొఖం పెట్టి.

"ఎందుకలా ఉడుక్కుంటావు బావా? నీ కోసం మంచి ప్రెజెంటు తెచ్చానులే!" అంది సీత.

"వెరీగుడ్! అయితే భోజనానికి లేవండి. మీ కోసం వంటంతా చేసేసి సిద్ధంగా ఉంచేం!" అన్నాడు

"ఓహో! ఏమేం వంటకాలు చేశారేమిటి?" అంది సీత.

"అన్నం, కందిపొడుం, ఆవకాయ, మజ్జిగ!" అన్నాడు చాలా సీరియస్‌గా.

భోజనాలయేక "అలా వీధిలోకి వెళ్ళి కిళ్ళీలు వేసుకుందాం పద" అన్నాడు సత్యమూర్తి నాతో. ఇల్లు దాటగానే అడిగేడు.

"ఎంతవరకొచ్చింది కథ ?"

"ఏమో! ఆమె చాలా పెంకిదండీ! అటూ తేల్చదు, ఇటూ తేల్చదు" అని జరిగిందంతా చెప్పేను.

"అప్పుడే హేమ్లెట్‌లా ముఖం పెట్టకు. ఇదంతా ఉపోద్ఘాత మన్నమాట. చెయ్యి చెయ్యి తగిలించి కొంత కరెంటు ఎక్కించావు గదా ?" అన్నాడు.

"కరెంటు కాదు. చెమట ఎక్కించేవు అంది !"

"అదే చమత్కారం అంటే లేకపోతే పదహారేళ్ళ కన్నెపడుచు. నువ్వు చెయ్యి పట్టుకోగానే నీ మీద వాలిపోతుందనుకున్నావా? ఇందులో ఎన్ని సాధక బాధకాలున్నాయి! నువ్వు ప్రెజంటు చేసిన చీర పుచ్చుకుంది. నువ్వు చెయ్యి పట్టుకుంటే ఊరుకుంది. నేను వెంట లేకపోయినా నీతో ఒంటరిగా తిరిగింది. అవునా? ఇక రెండో కార్యక్రమం విను. రేపు రెండు సినిమా టిక్కట్లు కొంటాను. బాల్కనీలో వెనక వరసులో ఇంగ్లీషు సినిమా కనుక హీరోకీ, హీరోయిన్‌కి మధ్య రెండు మూడు ఘాటైన సీనులు తప్పకుండా ఉంటాయి. ఏమంటావు ?"

"అలాగే" అన్నాను. మర్నాడు సాయంత్రం సత్యమూర్తి నాతో "మంచి ఇంగ్లీషు సినిమా ఒకటి నడుస్తోంది. రెండు టిక్కట్లు రిజర్వు చేసేను, వెళదాం పద" అన్నాడు సీత ఎదురుగా.

"సరే పదండి" అన్నాను. ఇద్దరం బట్టలు తొడుక్కుంటుంటే టెలిఫోను మ్రోగింది. సత్యమూర్తి రిసీవర్ ఎత్తేడు.

[ 20వ పేజీ చూడండి

"ఎవరూ? ... ఓహో ... మీటింగా? ... ఇప్పుడా? .... నో .... నో నాకో సినిమా ప్రోగ్రాం ఉంది సార్। ఒక స్నేహితుడితో వెళుతున్నాను. పంపేసేరే! రేపటికి పోస్టుపోన్ చెయ్యకూడదూ? .... సరే అయితే" అని ఒక పెద్ద నిట్టూర్పు విడిచి రిసీవరు దింపేసేడు. "విన్నావుగా? ఈ ప్రపంచంలో మరుక్షణంలో ఏమవుతుందో చెప్పలేం గదా?" అన్నాడు నా వైపు తిరిగి.

"పోనీ నిన్నొక్కణ్ణే పంపిద్దామంటే ఆ సినిమాహాలు ఇక్కడికి మూడుమైళ్ళ దూరంలో వుంది. ఇప్పుడేం చెయ్యడం? సీతా! ఇక నువ్వే శరణ్యం. నువ్వు నా జాగాలో వెళ్ళకతప్పదు" అన్నాడు సీత వైపు చూసి.

"నేనూ వెళ్ళను బాబూ!" అంది సీత.

"అదేమిటే! ఆయనేదో పాపం సరదాగా మన వూరు వస్తే ఆయనని ఇంట్లో కూచో పెడితే ఏం మర్యాదా?" అని తెర వెనక నుంచి గొంతుక వినిపించింది.

"పోనీలెండి. ఆవిడకి నాతో రావటం ఇష్టం లేకపోతే బలవంతం ఎందుకూ?" అన్నాను.

"అబ్బెబ్బె. అదేదీ కాదండీ. ఊరికే అన్నాను. వస్తానుండండి" అని గదిలోకి వెళ్ళింది సీత. సత్యమూర్తి వెళ్ళిపోయేడు. మరో పదిహేను నిమిషాలకి సీత నా కెదురుగా నిల్చుంది. నేను క్రితం రాత్రి కొని ఇచ్చిన చీర కట్టుకుంది. ఆమె వైపు విదానించి చూసి "నే నిప్పుడే లోకంలో వున్నాను?" అన్నాడు కళ్ళు మూసుకొని. ఆమె చెక్కిళ్ళు ఎరుపెక్కాయి.

"పదండి ఆలస్యం అవుతోంది" అంది నేల వైపు చూస్తూ.

"మీకు దిష్టి తగులుతోంది" అన్నాను.

"అయితే ఉప్పూ, మిరపకాయలు తీసుకొచ్చేదా?

"అబ్బే. నేనీ వూళ్ళో ఉన్నన్నాళ్ళూ మీరెన్ని సార్లు దిష్టి తీయించుకున్నా లాభం లేదు."

"మీరు కదుల్తారా, కదలరా?"

"కదులుతున్నా హుజూర్!"

సినిమా అవుతూంటే ఆమె చేతిమీద నా చెయ్యి ఉంచేను. మెల్లగా ఆ చేతిని వెనక్కి తీసేసుకుంది. కాస్సేపయేక ఆమె భుజం మీద నా చెయ్యి వేసేను.

"మీరిలా అల్లరిచేస్తే నే నింటికి వెళ్ళిపోతాను" అంది మెల్లిగా. చెయ్యి వెనక్కి తీసుకోక తప్పలేదు. సినిమా అయిపోయిన తర్వాత నేను ఋంగమూతితో హాలు బయటకి నడిచేను. ఆమె నావైపు జాలిగా చూసింది. ఇంటికి వచ్చేదాకా తోవలో నాతో ఏదేదో మాట్లాడాలని ప్రయత్నం చేసింది. నేను జవాబియ్యలేదు. సత్యమూర్తి యింకా ఇంటికి తిరిగి రాలేదు. నేను సరాసరి నా గదిలోకి వెళ్ళి చీకట్లో మంచంమీద పడుకున్నాను జోళ్ళయినా విప్పకుండా.

నా గదిలోకి అడుగుల చప్పుడైంది. ఎవరో లైటు వెలిగించేరు. నా మంచానికి దగ్గరగా నడిచేరు. "నామీద కోపం వచ్చిందా?"

నేను జవాబియ్యలేదు. "మీబాధ నాకు తెలుసు కాని మిమ్మల్నెలా ఓదార్చాలో నాకు తెలియదు. బహుశః మీరీవూరు రాకపోతేనే బాగుణ్ణేమో! ఒకవేళ తెలియక నేను చేసిన తప్పులేవైనా ఉంటే నన్ను క్షమించండి." ఆమె లేచి వెళ్ళిపోతోంది.

"వెళ్ళకు సీతా! నువ్వు లేకపోతే నేను బతకలేను. ఇటుచూడు. నేను ఎం.ఎస్.సి పాసవపోతున్నాను. మా వాళ్ళకి బోలెడు ఆస్తి ఉంది. నిన్ను కష్టంలేకుండా చేసుకుంటాను. నాకేం తక్కువని నువ్వు నన్ను కాదంటున్నావు?" అన్నాను బతిమాలుకుంటూ. గుమ్మం దగ్గర ఆగి వెనక్కి తిరిగింది. "ఈ ప్రపంచంలో ఏనాడైనా ఆడదాని ప్రేమని పురుషుడు కొనుక్కోగలిగేడు? మీరు చదువుకున్నవాళ్ళు! సంస్కారం గల వారు. ఆలోచించండి" ఆమె వెళ్ళిపోయింది.

మర్నాడు రాత్రి అలహాబాదు ప్లాటుఫారానికి కొస్త దూరంలో ఉన్న బోగీలో అతను, నేనూ కూర్చున్నాం. కంపార్టుమెంటులో మరెవరూ లేరు. వసంత ఋతువు వెళ్ళిపోయినా గ్రీష్మం ఇంకా ప్రవేశించలేదు. చల్లని గాలి నా శరీరాన్ని కాలుస్తోంది. దగ్గర్లో మామిడి చెట్టు మీదనుంచి కోయిల కూత ఒకటి కఠోరంగా వినిపిస్తోంది, తూర్పు దిక్కున ఆకాశం మీద చతుర్థి చంద్రుడు వచ్చకామెర్లలో రోగిలా కనుపిస్తున్నాడు.

"నేను నీకు చాలా అన్యాయం చేసేను" అన్నాడు సత్యమూర్తి ఒక్కనిట్టూర్పు విడిచి. "నీకు విషయాలన్నీ మొట్టమొదటే వివమరించి చెప్పి ఉంటే ఇన్ని గొడవలు రాకపోను. నేను చెప్పేది శ్రద్ధగా విను. విన్న తర్వాత నా ప్రవర్తన మీద నీ తీర్పు చెప్పు.

"ఐదు సంవత్సరాల క్రిందట నాకు ఇద్దరు పిల్లలుండేవారు నా భార్య సీత అంత అందమైనదని అననుగాని ఆమెను రోడ్డుమీద ఒకసారి చూసినవాడు మరొకసారి వెనక్కి తిరిగి తప్పక చూసేవాడు. ఆ రోజుల్లో నా జుత్తు నల్లగా తుమ్మెద రెక్కల్లా ఉండేది. నమ్ముతావా? ఊళ్ళో మహా చిక్షం వచ్చింది. మా కుటుంబం మీద పడింది. నా ఇద్దరు పిల్లల్ని ఈ చేతుల్తో పాతి పెట్టేను. నా భార్య చచ్చి బతికింది. కాని ఆమె ముఖమంతా ఖాళీ లేకుండా లోతైనగంట్లు - రెండు కళ్ళూ పోయేయి."

నేను షాక్ తిన్నవాడిలా లేచి కూర్చున్నాను.

"మాట్లాడకు. నేను చెప్పేదంతా పూర్తిగా విను. ముందు నీకెంత సేపూ మరదల్నే నాకు చూపిస్తున్నాడు తన భార్యని పరిచయం చెయ్యడేం? అని నువ్వనుకుంటున్నావని నాకు తెలీదూ? తెలుసు. అయితే ఇది వరకే నీకు చెప్పేనుగా నా కటువంటి తమాషాలంటే సరదా అని ప్రవాసంలోని అంధుణ్ణి. కళ్ళు పోగొట్టుకున్న భార్య- గంపెడు దుఃఖంలో ఉన్న భార్య. ఆమెనెలా ఓదార్చేది? ఆయాలూ, నౌకర్లూ ఆమెను సరిగ్గా చూస్తారా? కష్టం సుఖం కనుక్కోడానికి ఇరుగూ పొరుగూ ఒక్క తెలుగు కుటుంబమైనా లేదు. మా ఆవిడకి ఈ నాటికీ తెలుగు తప్ప మరో భాషరాదు. అప్పుడు దేశంలో ఉన్న మామగారికి నా పరిస్థితి రాసుకున్నాను నా తరపు వారెవ్వరూ లేరు. ఆయన సీతని తీసుకుని వచ్చేడు. కొన్నాళ్ళక్కడ ఉండి సీతని మా దగ్గర వదిలిపెట్టి వెళ్ళిపోయాడు.

"నాటికీ నేటిదాకా నా భార్య ఆ గది బయటకి రాదు. ఆమెకు జీవితం మీదే విరక్తి పుట్టింది. సీత లేకపోతే మాకో క్షణం గడవదు. నాలుగు సంవత్సరాలు గడిచేయి. కిందటి సంవత్సరం నాకు ఒక నాడు హఠాత్తుగా ఒక పరమ సత్యం బోధపడింది. సీత మునుపటి సీత కాదని. నా పట్ల ఆమె ప్రవర్తన నాకు ఇబ్బందిగా ఉండేది. ఆ నాటి నుంచి నా జాగ్రత్తలో నేనుండేవాణ్ణి. సీతకి చనువివ్వడం మానేసేను. సాధ్యమైనంత వరకూ ఆమెను తప్పించుకుని తిరిగేవాణ్ణి. ఒకనాడు సూటిగా అడిగేను. "సీతా! మీ ఇంటికి ఎప్పుడు వెళతావ్?" అని. "అదేమిటిబావా అలా అడుగుతావ్! ఇదే నా ఇల్లు!" అంది తొణక్కుండా. ఈ పిచ్చి ముదరకముందే ఈమె నిక్కడనుంచి పంపించేస్తే మంచిదని నా మామగారికి ఉత్తరం రాసేను. అతనొచ్చేడు. ఉరిపోసుకుని చస్తాను కాని మిమ్మల్నొదిలి వెళ్ళనంది, ఆయన మళ్ళీ వెళ్ళిపోయేడు. ఇప్పుడేం చెయ్యడం? జీవితం ఒక మహాసాగరం అన్నారు. ఆ సాగరంలో ఒక పెను తుఫాను వచ్చి నన్ను చిన్నాభిన్నం చేసి తీరానికి విసిరేసింది. అక్కడనే సొమ్మసిల్లి ఇసుకలో పడి వుంటే పౌర్ణమినాటి కెరటాలు ఒక దాని మీదొకటి ముంచుకుంటూ నన్ను మళ్ళీ లోపలికి లాగేయి. ఈ మారు మునగడమా, తేలడమా అని కర్తవ్యం తెలియక కొట్టుకుంటున్న నా దృష్టికి ఒక చక్కని పడవ కనిపించింది. అందులో నువ్వున్నావు. అప్పుడు నాకీ ఆలోచన తట్టింది. ఆ పడవలోకి ఎక్కి నిన్ను సముద్రంలో తోసేద్దామని, అందుకే నిన్ను అలహాబాద్ పిలిపించేను. ఏ విధంగా పోల్చినా నీతో నేను పోటీ పడలేనుకదా! నిన్ను చూసేక ఆమె తప్పక తన తెలివి తక్కువ ఆలోచనలకి స్వస్తి చెప్పి నిన్ను వరిస్తుందని గట్టిగా నమ్మేను. కాని ఇలా అవుతుందని నేను కలలోనైనా ఊహించలేదు. శరదృతువుపిదాటి శిశిరంలో అడుగుపెట్టేను నేను. తొలి వసంతంలో ఉందామె. మా ఇద్దరకీ పొత్తెక్కడ? నాకు తెలుసు అక్క సౌఖ్యంకోసం తన జీవితాన్ని బలి చెయ్యడానికి సిద్ధపడింది సీత. ఈ త్యాగమయిని నేనెలా స్వీకరించగలను? నన్నిప్పుడేమంటావు నేస్తం?"

కుంయ్‌మన్న ఇంజను కూతకి ఇద్దరం తుళ్ళి పడ్డాం. ప్లాటుఫారం మీదకి రైలు బండి ఎప్పుడొచ్చిందో మేము గమనించనేలేదు. ఇంజనుకి మా బోగిని తగిలించి రైలుబండి చివరకి తీసుకొని వెళ్ళి అక్కడ అటాచ్ చేసేరు.

"సరే! ఇక దిగండి" అన్నాను.

"దిగుతాను. నువ్వొక్కసారి మనస్ఫూర్తిగా నిన్ను క్షమించేనూ అను" అన్నాడు బొంగురు పోయిన గొంతుకతో.

"ఇందులో మిమ్మల్ని క్షమించేందుకేముంది! ఎన్ని యుగాలైనా పురుషుడు స్త్రీని ఏనాటికి అర్థం చేసుకోలేడు అది భగవంతుడు మనకిచ్చిన శాపం. వాళ్ళలోంచి జన్మించి వాళ్ళకి విలువ కడతాం అనుకోవడం మన తెలివి తక్కువ. అంతే."

[ ముగింపు 21 వ పేజీలో

- మార్చి 17, 1984 న న్యూజెర్సీలో Rutgers University, Food & Sciences Auditorium లో, కర్ణాటక సంగీత సమాఖ్యతో కలిసి నిర్వహించిన సంగీత త్రిమూర్తి దినోత్సవము మనోజ్ఞంగా జరిగింది. సుమారు 70 మంది ఆహూతులు పాల్గొన్నారు. శ్రీ కొవ్వూర వేణుగోపాల్ గారు పూజ సలిపారు. ఆతరువాత ముత్తుస్వామి దీక్షితార్ "వాతాపి గణపతింభజే", త్యాగరాజస్వామి పంచరత్న కీర్తనములు, శ్యామశాస్త్రి గారి కామాక్షి స్వరజతులతో గాయనీ గాయకులు సంగీతత్రిమూర్తులకు నీరాజనము సమర్పించారు. తరువాత చిరంజీవులు శ్రీ సాంద్ మూర్తి, ప్రదీప్ మూర్తి, ఉష రఘునాథ్, సుమాంత్ కొత్తా, వేదుల, వీణ, లీనా కృష్ణన్, మాస్టర్ గణేష్ గానం చేశారు. కుమారి సుచేత పాలెపల్లి వీణ వాయించింది. ఆ తరువాత శ్రీమతులు బాలాంబాళ్, ప్రభా రఘునాథ్, శైలా సీమంతిని, గోమతి సుందరం, శ్యామలా విశ్వనాథన్, ఉష పూర్ణ, రామకృష్ణన్, MK వేణుగోపాల్, హైమావతి విభూను, పూండి శాస్త్రి యు సంగీత గానం చేశారు. శ్రీమతి శ్యామలా మూర్తి, బాబూరావు, కల్పకం రామకృష్ణ మాను, శ్రీ శంకరరావు పాలెపల్లి వీణా వాదన సలిపారు. ఈ కార్యక్రమమునకు శ్రీమతి గోమతీ సుందరం వయొలిన్, శ్రీ రమేష్ మృదంగం పై సహాయం చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ప్రొఫెసర్ దాస్ గారు, వెంటల ఏర్పాటులలో ఎందరో మహిళలు సహాయమొనర్చారు. వారికి కృతజ్ఞతలు.

- హైదరాబాదులో వంశీ ఆర్ట్ థియేటర్స్ వారు పోయిన సంవత్సరం అమెరికా కళాకారులు శ్రీమతి ప్రభ రఘునాథ్, శ్రీ యస్వీ రామారావు, శ్రీ ప్రసన్న రెడ్డి గార్లను సన్మానించారు. ఇక్కడి కళాకారులు మన దేశమునకు వెళుతున్న యెడల వారి కళా ప్రదర్శనల నేర్పాటు చేయగలమని తెలియ జేస్తున్నారు. న్యూయార్కులో ఒక కేంద్రము (వార్తల కోసం) స్థాపించబోతున్నారు. వివరములకు: డా॥ కిడాంబి రఘునాథ్ (201) 463-0876 గారిని సంప్రదించండి.

—

- శ్రీ వెంపటి చిన్న సత్యం శ్రీనివాస కళ్యాణం "నృత్యనాటిక" తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘము తరఫున న్యూయార్కులో ఏప్రిల్ 21, 1984 న. కార్యకర్తలనెవరినైనా వివరములకు పిలవండి.

## శిశిరంలో వసంతం — వయిసింహ

గార్డు ఈల ఊదేడు. ఆకుపచ్చ లాంతరు ఎవరో చూపిస్తున్నారు. సత్యమూర్తి దిగిపోయేడు। ఇంజను ఆయాస పడుతూ రైలు బండిని ముందుకు లాగడం ప్రారంభించింది.

"అన్నట్లు మర్చిపోయేను. సీత నీకు దీన్నిమ్మంది" అని కిటికీలోంచి ఒక పొడుగాటి అట్టపెట్టె నాకు అందిచేడు, బండి ప్లాటుఫారం వదుల్తుంటే ఆ పెట్టె విప్పేను. లోపల ఎగ్జిబిషన్‌లో ఆమె కొన్న నెక్‌టై ఉంది. నెక్‌టైకి తగిలించిన ఒక కాగితం మీద "ప్రేమతో మీ సీత" అని ముత్యాల్లాంటి అక్షరాలతో రాసి ఉంది.

## HINDU TEMPLE FESTIVALS AND PROGRAMS:

**శ్రీరామనవమి ఉత్సవాలు:**

ఏప్రిల్ 8 12:30 PM శైలా సీమంతిని: గాత్రం
5-7PM శశి శ్వేత నారాయణ - నృత్యం
ఏప్రిల్ 14 5-7 PM: వెంపటి చిన్నసత్యం శిష్యురాలు "ఉదయిని" - నృత్యం
ఏప్రిల్ 15 5-7 PM భరతనాట్యం - "గోవింద"

April 10th - శ్రీరామనవమి - సీతా కళ్యాణం
12th - ఏకాదశి
13th - తమిళ సంవత్సరాది
14th - శ్రీరామపట్టాభిషేకము, ఆంజనేయ ఉత్సవము
15th - పూర్ణిమ - సత్యనారాయణ పూజ
26th - ఏకాదశి
30th - అమావాస్య
May 5th - శంకర జయంతి
11th - ఏకాదశి
13th - నరసింహ జయంతి
14th - బుద్ధ పూర్ణిమ
15th - మహా వైశాఖి
25th - హనుమాన్ జయంతి
26th - ఏకాదశి
30th - అమావాస్య

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A Non-profit Organization)

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

Member: Mr/Mrs. Dr/Ms. ______________ (Last) ______________ (First)

Spouse: Mr/Mrs. Dr/Ms. ______________ (Last) ______________ (First)

Children/ Date of Birth ______________ ______________
______________ ______________
______________ ______________

Address: ______________________________
No./Street/Apt. No.
______________________________
City/State/Zip Code

Phone: ______________________________

Occupation: ______________ (Member's) ______________ (Spouse's)

I do not have any objection to publish MY NAME/ SPOUSE'S NAME/CHILDREN'S NAME/CHILDREN'S AGES/ ADDRESS/PHONE NUMBER/MY OCCUPATION/SPOUSE'S OCCUPATION in your annual membership directory.

Date______________ Signature______________

Membership: ( ) Life $100.00, ( ) Family $15/yr.
( ) Single $10/yr, ( ) Student $5/yr.

Children above 18 and working should obtain separate membership.

Mail Checks to: Dr. R.K. Jonnada
77 Hillcrest Avenue
Morristown, NJ 07960
Phone: (201) 267-1764




### కిన్నెర నృత్యం

తమి కోనలో మిటా
రము త్రొక్కుతూ విగా
రము వొల్కుతూ కిన్నె
రటు లెగిరి యిటు లెగిరి
వనమేది వంపుతో — మనమేది
ముంపులో
కాలిగజ్జెలు మ్రోగెనే—జిలుగువి
త్రాలు తెరటాల్ చిందెనే

.... .... ....

జిలుగు టందియలతో
కులుకు క్రొన్నడలతో
వెలది కిన్నెరసాని
వలుత్రోవలుగ బోయి
తెలివూల తేనెవాకలు వారగా
చేసి
తెనుగు వాగై పారెనే—
వెత్తావిని
తెనుగు పాటలు పాడెనే.

(విశ్వనాథ 'కిన్నెరసాని'
పాటలనుండి)

## చెలీ! చలి

ప్రేయసి! మోము గుండ్రన మ
రీమరి గుండ్రన అంకపాళి పో
టీ యొసరించు గుండ్రని క
టిస్థలి గుండ్రని నోరు గుండ్రనై
పోయితి వీవు! నా వినతి
పూర్తిగ గుండ్రనిదైన గుండుసు
న్నా యొనరింతువో! చలి ది
నమ్ముల చాల కృతఘ్నురాలవై

మెండుగ తెల్లనాట నిక
మీదట నేర్పెదు మండలాలు ప
న్నెండగు నూర్లు మాత్రమట
నీ యొదలిన్ శతకోటిమండలా

లుండెను! వక్త్రమండలము
ఉన్నతమౌ కుచమండలమ్ము బ్ర
హ్మాండమువంటి నీ జఘన
మండల మెన్నని చెప్పెదున్ చెలీ!

అతివరో! నాకు మూడు పదు
లంచు వయస్సును చెప్పె తిప్పె డీ
గతి పదవీచ్యుతిన్ గలుగ
కౌగిలి రద్దు—సుఖంబు రద్దు—ఈ
హితములు రద్దు బొత్తిగ ఇ
టీవల ముద్దులు గూడ రద్దు చే
సితి విటు సీతువెల్ల గడచెన్
మఘమాస మికెట్లు సాగునో!

ఈ రకమైన సీతువు స
హింపదలంచితిరేని దైవ చిం
తా రతి దేహధారణ మొ
నర్చెదు లేద కుటీర మొండు నా
చారమునందు వేసికొని
చక్కనిదానిని ప్రక్కజేర్చి వ
క్షోరుహపాళి బిట్టదుము
కొంచు పరుండుడు మీకు మేలగున్

—ఉత్పల

—ఆంధ్రజ్యోతి సౌజన్యంతో

### ఎదురు చూచే పాట

పాడవే నారాణి పాడవే పాట
నీ పాటకై నావీణ ఎదురు చూచేవేళ।
—॥పా॥

రాగమాలాపనలో వీణమీటెదను
గళమెత్తి పాడవే స్వరఝరుల నింపవే
॥ పాడవే॥

పాడకున్నావంటే మూగబోవును వీణ
నాలోని భావాలు మలినమై పోవునే
॥ పాడవే॥

— శ్రీమతి రాణి ఉంబ
ఫ్లషింగ్, న్యూయార్క్

ఒక్క సిరా చుక్క - లక్ష మెదళ్ళకు కదలిక
— సినారె


(212) 565-6516

OPEN 7 DAYS

ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

018S1284

Answers to this month's Telugu Jyothi's 20 Questions:

1. Yes; A rainbow can be seen as a complete circle, if you can see from its center, either from a plane or from helicopter.
2. The man entered the house, when it was striking the last bell of 12 o'clock.
3. There is no 'missing' dollar. Suresh paid $12, and amongst this, $10 was taken by the hotel clerk, and $2 by the bellboy.
4. Yes, The Humming bird.
5. High Seas, like High-Ways are used for any International waters (i.e., beyond the 12 mile zone of "territorial" waters of any Country). Highways are also supposed to be not State-owned or City-owned roadways.
6. This is a tricky question. If the horse has the energy or does'nt get killed, it can run all the way. But that is not the answer; the correct answer is " A horse can run only as far as the center of the forest," because, after it crosses the center it is coming 'out' of the forest and not 'running into' the forest.
7. 33.
8. All nocturnal animals and birds have been provided by nature, a series of 'reflecting mirrors' in the retina of the eyes. This enhances their visibility in darkness. The principle is like the relectors we see on the roads and highways at the bends of the roads; they reflect the light you put on them.
9. Horse, like elephants and some other 4 legged animals prefer to sleep standing up. They can sleep lying down, but they are very restless that way.
10. If you think it is zero year, you are wrong. Somehow the error was made by Dianysiu and the modern calculation showed that christ would have been born between 8 B.C. and 4 B.C.
11. Chrales Lindberg was NOT the first to fly across Atlantic. He was 119th, in fact; But he was the first SOLO flyer to fly NON STOP across Atlantic.
12. The hair, the nails, Cornes (the transparent structure in front of iris of the eye), the lens of the eye and articular cartillages (cartillages in between the bones taking part in a joint) Enamel of the teeth also is a avascular structure.
13. The winter of 1981-82 is considered to be the worst for USA, in the 20th century with several deaths due to freezing, animal loss and farm produce loss, etc.
14. Venus.
15. Yes, they do, but not hypocritically, as usually implied. In fact, it has no need to have watering of the eyes, as it lives most of the time in water; but it does shed tears, when it opens its mouth wide (while swallowing something big) due to squeezing of its lachrimal glands. (just as we have tears when we yawn real wide)
16. The common concept that "S.O.S." stands for "Save Our Souls" was created, after the morse code signal "S.O.S." was in use for a long time. In the morse code, to seek for help, "three dots, three dashes, three dots" (the easiest coding symbols) has been used first.
17. Based on the principle, X multiplied by X-1 and divided by 2, it comes to 45.
18. Tricky question. 5% had only one earring, and out of 95%, half had 2 and half did not have any - that means an average of 1 for these 95% also. In other words all 400 had an average of 1 earring - a total of 400 earrings.
19. Androi Gromyko of USSR since 1957.
20. They are: Pyramids of Egypt, especially Cheops at Giza; Hanging Gardens (and Wall) of Babylon (Iraq); Statue of God, Zeus at Olympia, Greece; Temple for goddess Diana at Ephesus, Turkey; Temple in the city of Halicornassus, Turkey; Colossius of Rhode (a bronze statue of Helicos, the sun god) in the island of Rhodes; Lighthouse of Pharos, on the Island of Phaos, Egypt.

Answer to ~~last~~ February's month's question:

The busiest airport in the world is Chicago's O'Hare International Airport.

THE TELUGU FINE ARTS SOCIETY, INC
UGADI CELEBRATIONS, Apr.7, 1984
SAMPSON G. SMITH INTERMEDIATE SCHOOL, FRANKLIN TOWNSHIP, NEW JERSEY, U.S.A.

PROGRAM

3.00 PM Prayer: Dr.Mrs. Malladi Visalakshi
3.05 PM BUSINESS SESSION
3.20 PM "Nallavade"-Dance
Miss Madhu Ramana, Miss Krishna Manikonda, Miss Nita Vangeepuram
Choreography: Mrs. Ambika Sukumaran
3.25 PM BHAJAN: Production: Mrs. Kusum Mohan
Harmonium: Mrs. Rita Kohli, Tabla: Prof: Ananda Mohan, Participants: Miss Kalyani Mohan, Miss Arti Kohli, Miss Vandana Misra, Miss Anjali Bhatia
3.40 PM BHARATA NATYAM: Miss Aparna Kolli, Miss Ammu Ramakrishnan
3.50 PM PIANO: Miss Rajita, VASUDHA Bhavaraju, Miss Lata Rao, Master Madhav Rao
3.55 PM SONG: Miss Usha Raghunath, VEENA: Miss Lakshmi Rao, Production: Mrs. Amba Rao & Mrs. Prabha Raghunath
4.00 PM DANCE: Miss Sunita Polepalli
4.15 PM FANCY DRESS: By children
4.20 PM PLAY: "Athithi Devullu Vasthunnaru"
Written by: ADI VISHNU
Sitapathi: Mr. MURALI MANIKONDA; Padma: Mrs. GOWRI MANIKONDA; Subbarao: Mr. BANGARU BABU; Kavisri: Mr. SANKARA RAO POLEPALLI; Bhagavanlu: Mr. RAMMOHAN AMMANAMANCHI; Chainulu: Mr. PRASAD WUNNAVA; Rikshavadu: Mr. RAMAKRISHNA CHALIKONDA; Officer: Mr. ADINARAYANA MURTHY KOWTHA; Direction: Mr. LAKSHMI-NARAYANA TANGIRALA & Mrs. VIJAYA CHALIKONDA
5.05 PM PILGRIM DANCE: Conducted by: Dr. Mrs. Krishna Dayanidhi.
Miss Karuna, Miss Vandana, Miss Srirekha Dayanidhi, Miss Bharathi Chimmiri
5.10 PM MONO ACTION - MAYASABHA:
Dr. Haranath Policherla
5.20 PM VOTE OF THANKS: PRIZE DISTRIBUTION
5.30 PM DINNER

తెలుగు కళా సమితి
రక్తాక్షి ఉగాది ఉత్సవము, ఏప్రిల్ 7, 1984

కార్యక్రమము

3.00 PM: ప్రార్థన: డా. శ్రీమతి మల్లాది విశాలాక్షి
3.05 PM: ఎన్నికలు
3.20 PM: నల్లవాడే-నృత్యం: కుమారీలు మధు రమణ కృష్ణ మాణికొండ, నీత వంగీపురం.
నిర్వహణ: శ్రీమతి అంబికా సుకుమారన్
3.25 PM: భజన: నిర్వహణ: శ్రీమతి కుసుమ్ మోహన్ హార్మోనియం: శ్రీమతి రీటా కోహ్లీ, తబలా: ప్రొ. ఆనందమోహన్; కళాకారులు: కుమారీలు కళ్యాణి మోహన్, ఆర్తి కోహ్లీ, వందన మిశ్రా, అంజలి భాటియా.
3.40 P.M: భరతనాట్యం: కుమారీలు అపర్ణ కొల్లి, అమ్ము రామకృష్ణన్
3.50 PM: పియానో: కుమారీలు రజిత, వసుధ భావరాజు; లతా రావు, చి|| మాధవ్ రావు
3.55 PM: గానం: కుమారి ఉష రఘునాథ్, వీణ: కుమారి లక్ష్మి రావు; నిర్వహణ: శ్రీమతి అంబా రావు, శ్రీమతి ప్రభ రఘునాథ్
4.00 PM: నృత్యం: కుమారి సునీత పోలేపల్లి
4.15 PM: విచిత్ర వేషధారణ: పిల్లలచే
4.20 PM: నాటిక: "అతిథి దేవుళ్ళు వస్తున్నారు"
రచన: శ్రీ ఆది విష్ణు: పాత్ర ధారులు: సీతాపతి: శ్రీ మురళి మాణికొండ; పద్మ: శ్రీమతి గౌరి మాణికొండ; సుబ్బారావు: శ్రీ బంగారు బాబు; కవిశ్రీ: శ్రీ శంకర్రావు పోలేపల్లి భగవాన్లు: శ్రీ రామ్మోహన్ అమ్మనమంచి; చైనులు: శ్రీ ప్రసాద్ వున్నవ; రిక్షావాడు: శ్రీ రామకృష్ణ చలికొండ; ఆఫీసరు: శ్రీ ఆదినారాయణమూర్తి కౌతా; దర్శకత్వం: శ్రీ లక్ష్మీనారాయణ తంగిరాల, శ్రీమతి విజయ చలికొండ
5.05 PM: పిల్గ్రిమ్ నృత్యం: నిర్వహణ: డా|| శ్రీమతి కృష్ణ దయానిధి కుమారీలు కరుణ, వందన, శ్రీరేఖ దయానిధి, భారతి చిమ్మిరి.
5.10 PM: మయసభ - ఏకపాత్రాభినయనము
డా. హరనాథ్ పోలిచెర్ల
5.20 PM: వందన సమర్పణ - బహుమతి ప్రదానం
5.30 PM: విందు భోజనము

Happy New Year
Compliments of

Burra International, Inc.
Investment • Marketing • Consulting

7 West 18 Street
New York, NY. 10011